



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
అక్టోబరు 22, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## ఎన్ని కోట్లు ఖర్చు చేసిన టిఆర్ఎస్ గెలవదు బీజేపీనే గెలుపు

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం

## ప్రజలను మోసం చేసిన రాజగోపాల్‌రెడ్డికి గుణపాఠం చెప్పాలి

మునుగోడు ప్రజలకు టిఆర్ఎస్ పార్టీ అండ..

సర్వేల్ లో ప్రచారం చేపట్టిన టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సతీమణి అరుణ..



## సొంతింటికి చేరిన స్వామిగౌడ్, శ్రవణ్



హైదరాబాద్: మునుగోడు ఉపఎన్నిక ముంగిట బీజేపీకి మరో పెద్దషాక్ తగిలింది. రెండ్రోజుల కిందట మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ పార్టీని వీడగా, శుక్రవారం ఇద్దరు కీలక నేతలు కే స్వామిగౌడ్, దాసోజు శ్రవణ్‌కుమార్‌లు బీజేపీకి గుడ్‌బై చెప్పి టీఆర్ఎస్‌లో చేరారు. రంగారెడ్డి జిల్లా మన్నెగూడలో జరిగిన కార్యక్రమంలో వారిద్దరికి టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదర స్వాగతం పలికారు. కేటీఆర్ మాట్లాడుతూ.. 'రాష్ట్ర ప్రయోజనాలు కాపాడే నేత కేసీఆర్ మాత్రమే. ఆయన నాయకత్వంలో ఉద్యోగులం దరినీ ఏకతాటిపైకి తెచ్చి రాష్ట్రం కోసం స్వామిగౌడ్ వీరోచిత పోరాటాలు చేశారు. స్వామిగౌడ్, దాసోజు శ్రవణ్ తిరిగి టీఆర్ఎస లోకి రావడం శుభపరిణామం. ఉద్యమకాలంలో పనిచేసిన వాళ్లు పార్టీని వీడిపోయిన పుడు కొంత బాధ కలిగింది. అయినా ఎక్కడ కనిపి ంచినా మాట్లాడు కొన్నాం. తెలంగాణ అభివృద్ధిని కాంక్షి స్తూ తిరిగి రావడం చాలా ఆనందంగా ఉన్నది' అన్నా రు. బీజేపీకి రాజీనామా చేసి టీఆర్ఎస్‌లో చేరడం సొంత ఇంటికి వచ్చినంత సంతోషంగా ఉన్నదని శాసనమండలి మాజీ చైర్మన్ కే స్వామిగౌడ్ అన్నారు. టీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజలందరితో కలిసి తెలంగాణ సాధనకు పోరాడామని, విభజన సమస్యలు పరిషారమవుతాయన్న ఆశతో బీజేపీలో చేరితే.. రెండేండ్ల నుంచి ఏ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు.



## బీజేపీ భయానికి మందబలం మేసుకొచ్చి యుద్ధం చేస్తుండు..

### మీ కోసం పదవిని త్యాగం చేసిన రాజగోపాల్ రెడ్డికి తిరిగి మీ ఓటుతో పదవివ్వాలి

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : బిజెపి భయానికి మందబలం ఏసుకొచ్చి యుద్ధం చేస్తుండు కేసీఆర్ మీ ఉడుత ఊపులకు భయపడే లేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు.మునుగోడు ఉప ఎన్నికలలో భాగంగా రోడ్డు షో ని సంస్థాన్ నారాయణపురంలో ప్రాచీన శివాలయం నుండి స్థానిక చౌరస్తా రామాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేసింది మీ కోసం చేసిండన్నారు.ప్రచారానికి వచ్చి చెప్తాలేను.మీ ఊర్లో పేరుగల శివుని మీద ఒట్టు పెట్టి చెప్తున్న మొక్కుర్రి మీరు కూడా కెసిఆర్ పాలన పోవాలని అన్నారు. హెలికాప్టర్లో రాచకొండ కు వచ్చి ఏడేళ్లయింది ఫిలిం సిటీ చేస్తా అనే మాట ఇచ్చి పోయి మళ్ళీ రాక పాయే పొడు భూముల సమస్యల గురించి పరిష్కరించమంటే ఫారెస్ట్ అధికారులతో వేధింపులకు గురిచేస్తూ గిరిజనులను అనేక అనేక ఇబ్బందులు పెడుతున్నారన్నారు.చర్ల గూడెం ప్రాజెక్టు పూర్తి చేస్తే ఈ ప్రాంతం శస్య శమలంగా ఉంటదన్నారూ.చేనేత కార్మికులకు సబ్సిడి కోసం జాతీయ స్థాయిలో అవార్డుల ను అందుకున్న గడ్డ ఎస్టీ ఎస్సి బిసి ల సమస్యలపై మీ కోసం కొట్లాడిండు కానీ సమయం ఇయ్యలేదని అన్నారు.ఇలాంటి సమస్యలకు పరిష్కారం చేయనందుకు రాజ్ గోపాల్ రెడ్డి రాజీనామా చేసి బీజేపీ లో చేరిండు అన్నారు. ఈ ఉప ఎన్నిక వచ్చింది రాజగోపాల్ రెడ్డి కోసం కాదు మునుగోడు ఉన్న సమస్యల్లో పరిష్కారం కోసం వచ్చిందని అన్నారు.ఆయన రాజీనామా కి రోడ్డు నిర్మాణం, గట్టుపల్ మండలం, పింఛన్లు దళిత బంధు ఇలా ఎన్నో పథకాలు రాజగోపాల్ రెడ్డి రాజీనామకు వదిలిండు.తిరిగి మళ్ళీ మనం రాజగోపాల్ రెడ్డి కి ఆయన పదవి ఈ ఎన్నికలల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించి కేసీఆర్ కి దిమ్మతిరిగేలా మునుగోడు కోసం కొట్లాడేలా అసెంబ్లీకి పంపించాలని కోరారు.మీ మునుగోడు అభివృద్ధి కి తెలంగాణను బంగారు తెలంగాణ గా తీర్చిదిద్దే విదంగా కేసీఆర్ ప్రభుత్వన్నీ గద్దె దించేలా బిజెపి పార్టీ యుద్ధం చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు,భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్,వివేక్ వెంకటస్వామి, జితేందర్ రెడ్డి, గొంగిడి మనోహర్ రెడ్డి, కాసం వెంకటేశం, విజయరామారావు, రమేష్ రాథోడ్, వి.ఎన్ గౌడ్, అంతటి ధన రాజ్,ఉప్పల లింగస్వామి,కోను రెడ్డి నరసింహ కరంటోతు శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు

## పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**ఆ దిశగా ప్రభుత్వం చర్యలు ఏవి?**

**కాలుష్యం మాకు... ఉద్యోగ అవకాశాలు మరొకరికా??**

**బీసీ రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ బద్దుల శ్రీధర్ యాదవ్**

( వార్త మిర్రర్ ప్రతినిధి)



చౌటుప్పల్ లోని ఫార్మా పరిశ్రమల్లో స్థానిక నిరుద్యోగ యువతకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బీసీ రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ బద్దుల శ్రీధర్ యాదవ్ డిమాండ్ చేశారు. మునుగోడు నియోజకవర్గ పరిధిలో లక్షలాదిమంది నిరుద్యోగులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ప్రాంతంలో ఈ చదువుకున్న యువత కూడా లారీ డ్రైవర్లుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక యువతకు అర్హత ఆధారంగా చౌటుప్పల్ లోని ఫార్మా పరిశ్రమలో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్న ఆయన, మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా అధికార పార్టీ స్పష్టమైన హామీ ఇవ్వకపోతే నిరుద్యోగ యువత తగిన గుణపాఠం నేర్పాలని కోరారు. చౌటుప్పల్ మండల పరిధిలో వందలాది ఫార్మా కంపెనీలు కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయన్నారు. కాలుష్య కసారంతో ఇబ్బందులు పడేది తాము, ఉద్యోగ అవకాశాలు ఇతర ప్రాంతాల వారికా అంటూ ప్రశ్నించారు. చౌటుప్పల్ మండలం లోని ఫార్మా కంపెనీల వల్ల భూగర్భ జలాలు కలుషితం కావడంతో పాటు, స్థానికులు అనేక చర్మవ్యాధులతో బాధపడుతున్నారని బత్తుల శ్రీధర్ యాదవ్ అన్నారు. స్థానికంగా పరిశ్రమలు వెదజల్లే కాలుష్యాన్ని అరికట్టే దిశగా కాలుష్య నియంత్రణ మండలి బోర్డు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు.





## మునుగోడు ఉప ఎన్నికపై మరిన్ని వార్తలు 4,5 పేజీల్లో



## దీపావళి శుభాకాంక్షలతో...

నిజాలను నిర్భయంగా చెప్పేందుకు... అవినీతి, అక్రమాల గుట్టు విప్పేందుకు... ప్రజా సమస్యల పరిష్కారానిపై, రాజకీయ నాయకులు తెర వెనుక బాగోతాలను తేట తెల్లం చేసేందుకు... మీ ముందుకు వస్తున్న

# వార్త మిర్రర్ న్యూస్ ఛానల్

ఆదరించండి... ఆశీర్వదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జ్

919949222450


# ఓటర్లకు బహాటంగానే ప్రలోభాలు

**ఎన్నికల కమిషన్ ఏం చేస్తున్నట్లు?**

**ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలక్షన్ అంటే ఇదేనా??**

**అభ్యర్థులపై ఎందుకు చర్యలు తీసుకోరు?**

( వార్త మిర్రర్ నిఘా ప్రతినిధి )



మునుగోడు ఓటర్లను బాహాటంగానే ప్రధాన పార్టీలైన టిఆర్ఎస్, బిజెపిలు బాహాటంగానే ప్రలోభ పెడుతున్నాయి. హైదరాబాదు నగరంలో నివసిస్తున్న మునుగోడు ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు విందు రాజకీయాలను నడుపుతున్నాయి. అయినా ఎలక్షన్ కమిషన్ ఎటువంటి చర్యలుతీసుకోవడం లేదు. ఇప్పటికే టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కుల సంఘాల వారీగా, ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. అలాగే మునుగోడు ఓటర్లకు ఆత్మీయ సమ్మేళనాల పేరిట మద్యం దావతులనుఏర్పాటు చేశారు. బిజెపి తామేమీ తక్కువ తినలేదని, ఆత్మీయ సమ్మేళనాలను ఏర్పాటు చేసింది. ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలక్షన్ నిర్వహిస్తామని చెబుతున్న ఎన్నికల కమిషన్, ప్రధాన రాజకీయ పార్టీలు నియోజకవర్గం బయట నిర్వహిస్తున్న విందు రాజకీయాలపై ఎందుకని దృష్టి సారించడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందే నియోజకవర్గ పరిధిలో విందు రాజకీయాలతో ఓటర్లను ప్రలోభ పెట్టే ప్రయత్నం చేయగా, ఇప్పుడు వేదిక హైదరాబాదు నగరానికి మారిందని పలువురు అంటున్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే రీతిలో కొనసాగుతున్న ఈ విందు రాజకీయాలపై ఈసీ కొరడా ఝులిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అంటున్నారు. చూడాలి మరి ఈసీ ఇప్పటికైనా కళ్ళు తెరిచి చర్యలు తీసుకుంటుందో.. కళ్ళున్న కబోదిలా చూస్తూ ఊరుకుంటుందో?!.

## యాదాద్రి ఆలయానికి ఆధ్యాత్మిక హరిత పుణ్య క్షేత్రం (గ్రీన్ ప్లేస్ ఆఫ్ వర్షిప్)గా గుర్తింపు లభించడంపై సీఎం కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు.



యాదాద్రి వార్త మిర్రర్ : ఇది మన సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వానికి దకిన గొప్ప గౌరవమని తెలిపారు. ప్రజల మనోభావాలను, మత సాంప్రదాయాలను గౌరవిస్తూ రాష్ట్ర ప్రభు త్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పునర్ నిర్మించిన ఈ ఆలయం భారత ఆధ్యాత్మిక పునరుజ్జీవ వైభవానికి ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. యాదాద్రి ఆలయ పవిత్రతకు, ప్రాశస్త్యానికి భంగం వాటిల్లకుండా ఈ ఆలయాన్ని ఆధునీకరించడాన్ని 'ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్' ప్రశంసించడం తెలంగాణ ప్రభుత్వానికి దకిన అపూర్వ గౌరవమన్నారు. రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లేలా యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి కృపాకటాక్షాలు ఉండాలని సీఎం కేసీఆర్ ఆకాంక్షించారు.



## గాంధీ భవన్ లో జరిగిన భారత్ జోడో యాత్ర సమీక్ష సమావేశంలో పాల్గొన్న బీర్ల అయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ లో భావి ప్రధాని రాహుల్ గాంధీ చేపడుతున్న భారత్ జోడో యాత్ర తెలంగాణ లోకి అడుగుపెట్టబోతున్న సందర్భంగా గాంధీ భవన్ లో పబ్లిక్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న.లిభారత్ జోడో యాత్ర పబ్లిక్ సిటీ కమిటి మేంబర్–టీపీసీసీ మేంబర్–ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య గారు

## మునుగోడులో టిఆర్ఎస్ విజయం ఖాయం: దొంతు శ్రీదేవి రామ్మోహన్



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 21 : నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలోని పుట్టపాక గ్రామంలో హైదరాబాద్ మాజీ మేయర్ దొంతు రామ్మోహన్ సతీమణి శ్రీదేవి గురువారం ఇంటింటా ప్రచారం చేశారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ టిఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడు బలిజ శివ ప్రసాద్ ఆమెతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయం ఖాయమన్నారు. ప్రచారం చేస్తున్న సందర్భంగా ప్రజలు టిఆర్ఎస్ ను ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఆదరిస్తున్న తీరును బట్టి ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. చేనేత కార్మికులకు పెన్షన్లు వారి అభివృద్ధి కోసం నిధులు కేటాయించడం పట్ల పద్మశాలీలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ ఉప ఎన్నికల్లో మునుగోడు ప్రజలు టిఆర్ఎస్కు బ్రహ్మరథం పడతారని అన్నారు. ఈ ప్రచారంలో కోరుట్ల నియోజకవర్గ తెరాస శ్రేణులు పుట్టపాక తెరాస నాయకులు, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల

యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి మండలం బస్వాపురం గ్రామంలో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీపీ నరాల నిర్మల. ఎంపీపీ నిర్మల మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని మన ఆరోగ్యాన్ని మించిన ఆస్తి ఏదీ లేదని ఈరోజు మన గ్రామంలో నిర్వహిస్తున్న ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కస్తూరి మంజుల గ్రామ శాఖ అధ్యక్షులు సామల వినయ్ పులి లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు


## రైతు బంధు పేదల కోసం కాదు ధనికుల కోసమే బిజెపి నేత నాటి మల్లేష్ గౌడ్




యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం పేదల కోసం కాదని వందల వేల ఎకరాలు ఉన్న ధనికుల కోసమే ప్రవేశపెట్టారని అన్నారు ఆసరా పెన్షన్లు 2000 రూపాయలు చేతికిచ్చి బస్సు చార్జీల రూపంలో కరెంటు చార్జీల రూపంలో అధిక ధరలు పెంచి ప్రజల నుంచి తిరిగి వసూలు చేస్తున్న ప్రభుత్వం అని మండిపడ్డారు టిఆర్ఎస్ ఓటమి భయంతోనే ఎంపీటీసీ స్థాయిలో మంత్రులను ఎమ్మెల్యేలను ప్రచారంలోకి ప్రభుత్వం దింపిందని అన్నారు ఎన్నిక గెలుపు ఓటములను పక్కన పెడితే మద్యం ఏరులై పారుస్తుందని యువతని మందుకు బానిసలను చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు

# గ్రీన్ ప్లేస్ ఆఫ్ వర్షిప్‌గా యాదాద్రి ఆలయానికి అవార్డు

### పర్యావరణ అనుకూల ఏర్పాట్లకు ఐజీబీసీ గుర్తింపు



యాదాద్రి వార్త మిర్రర్ : పర్యావరణ అనుకూల హరిత విధానాలతో రాష్ట్ర ప్రభుత్వం అత్యద్భుతంగా నిర్మించిన యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆల యం మరో ఘనత సాధించింది. 2022–25 సంవత్సరాలకు గాను ప్రతిష్ఠాత్మక 'గ్రీన్ ప్లేస్ ఆఫ్ వర్షిప్' గుర్తింపును కైవసం చేసుకొన్నది. 40% పచ్చదనంతో విద్యుత్తు వినియోగాన్ని సాధ్యమైనంత మేరకు తగ్గించేలా ఈ ఆలయాన్ని నిర్మించడంతో ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజీబీసీ) ఈ గుర్తింపు ఇచ్చింది. గుహలో స్వయంభువుగా వెలిసిన 13వ శతాబ్దంనాటి స్వామివారి విగ్రహానికి ఎటువంటి నష్టం జరగకుండా ప్రణాళికాబద్ధంగా ఆలయా న్ని నిర్మించినందుకు ఈ అవార్డు లభించినట్లు ఆలయ వైస్‌చైర్మన్ జీ కిషన్‌రావు తెలిపారు. సన్ పైప్ ద్వారా ప్రధాన ఆలయంలోకి సహజ సిద్ధంగా గాలి, వెలుతురు ధారాళంగా వచ్చే ఏర్పాట్లు చేయడంతోపాటు భక్తుల కోసం 14 లక్షల లీటర్ల సామర్థ్యం గల కొలను, స్వచ్ఛమైన మంచినీటి సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేయడం ఈ గుర్తింపునకు మరో కారణమని వివరించారు. భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) అనుబంధ సంస్థ అయిన ఐజీబీసీ నిర్మా ణ రంగంలో హరిత విధానాలను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణాన్ని సమతుల్యంగా ఉంచేందుకు కృషి చేస్తున్నది. 2025 నాటికి ప్రపంచంలో అత్యుత్తమ పర్యావరణ అనుకూల నిర్మాణాలు జరిపే దేశాల సరసన భారత్‌ను నిలపాలన్నది ఐజీబీసీ లక్ష్యం.

# భారత్ జోడో యాత్రని విజయవంతం చెయాలి

### టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణరావు



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 21 : కోరుట్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణ రావు.మాట్లాడుతూ.ఈ నెల 23 వ తేదీన తెలంగాణ లో ప్రారంభం కానున్న రాహుల్ గాంధీ.భారత్ జోడో యాత్ర ని తెలంగాణ ప్రజలు విజయవంతం చేయాలని టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణ రావు అన్నారు. ఇప్పటి వరకు మూడు రాష్ట్రాల లో 1000 కిలోమీటర్ల పాదయాత్ర రాహుల్ గాంధీ పూర్తి చేశారు అని టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణ రావు అన్నారు. ఈ నెల 23 నుండి నవంబర్ 6 వరకు తెలంగాణ లో రాహుల్ గాంధీ.భారత్ జోడో యాత్ర ఉంటుంది అని అందులో మన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు.నాయకులు.యువజన కాంగ్రెస్ నాయకులు అందురు పాల్గొని రాహుల్ గాంధీ, పాదయాత్ర కి మద్దతు తెల్పల్సింది కోరారు.పేద ప్రజలకోసం.దేశ బాగుకోస%శీ% అనునిత్యం పోరాడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని జువ్వాడి కృష్ణ రావు అన్నారు.దేశానికి ప్రధానమంత్రి అయ్యే అవకాశం ఉండి పదవి వద్దు అనుకోని ప్రజల మధ్య ఉన్న నాయకులు రాహుల్ గాంధీ,అని అన్నారు.దేశంలో మోడీ పాలన లో పేద ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు అని వారి కష్టాలను తెలుసుకునేందుకు రాహుల్ గాంధీ, పాదయాత్ర జరుగుతుంది అని అన్నారు.మతాల మధ్య చిచ్చు పెట్టి మరల అధికారంలోకి రావాలని చూస్తున్న బీజేపీకి వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఖచ్చిత%శీ% గా తగిన బుద్ధి చెప్తారు అని.దేశంలో మెడి రాష్ట్రంలో కేడి ల దుర్మార్గపు పాలనకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉందని టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణ రావు, అన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంతం రాజాం. కోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పెరుమాండ్ల సత్యనారాయణ. కోరుట్ల పట్టణ ఉపాధ్యక్షుడు ఎండీ. నయీమ్. ఎండీ. నబీ. కోరుట్ల పట్టణ %ంఎ% సెల్ అధ్యక్షుడు పసుల కృష్ణ ప్రసాద్.యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలేటి మహిపల్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి తుపాకుల భజన్న.ఎంబెరి సత్యనారాయణ. నాజీముద్దిన్. మంతెన గంగానర్సయ్య.కోరుట్ల పట్టణ యువజన కాంగ్రెస్ కార్యదర్శి మ్యాదిరి లక్ష్మణ్.కిసాన్ సెల్ పట్టణ అధ్యక్షుడు శ్రీరాముల అమరేందర్.తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నూతన విద్యా విధానాన్ని వెనక్కి తీసుకోవాలి

మిర్యాలగూడ వార్త మిర్రర్ : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ సమావేశం శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బికారి మల్లేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. జాతీయ నూతన విద్యా విధానం వల్ల పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎస్టీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు విద్యకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు .నూతన విద్యా విధానంలో ఉన్నత విద్య కోర్సులలో కులవృత్తులను చేర్చి విద్యార్థులకు శాస్త్ర విద్యా విధానాన్ని దూరం చేయాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని తెస్తుందన్నారు. నూతన విద్యా విధానంలో శాస్త్రీయ విద్యా విధానానికి బదులుగా జ్యోతిష్యం, బుర్రకథ లాంటి కోర్సులు జోడించారన్నారు. విద్యార్థులకు కావాల్సిన శాస్త్రీయ విద్యా విధానం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించాలి గాని పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యను దూరం చేసే నూతన జాతీయ విద్యా విధానాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేసేంతవరకు దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదా




నాయక్, ఎస్ఎఫ్ఐ టౌన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్ వాదుద్ మిర్యాలగూడ మండల కార్యదర్శి మనీ అడవిదేవుల పల్లి మండల అధ్యక్షులు శ్రవణ్ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ నాయకులు నుమన్ ఆకాష్ ,సమాధ్, ఉపేందర్, తరుణ్ ,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# 2.50.000 వేల రూపాయల చెక్కును అందజేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 21 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మండలంలోని దేవాలయానికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చైర్మన్ హాయ్ కథ ఫౌండేషన్ రెండు లక్షల 50 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ఎగ్జిక్యూటివ్ నెంబర్ వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దైవ నామస్మరణతోనే ముక్తి లభిస్తుంది దైవ0దిక జీవితంలో భక్తి భాగం చేసుకోవాలి అప్పుడే మానసిక ప్రశాంతత చేకూరుతుంది గాను గట్టు తాండా బాలాజీ ఆలయ నిర్మాణానికి గాను ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అందజేసిన రెండు లక్షల యాభై వేల రూపాయల విరాళం దైవ నామస్మరణ తోనే ముక్తి లభిస్తుందని ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి అన్నారు వెల్దండ మండల పరిధిలోని గానుగట్టు తాండా గ్రామ పంచాయతీలో వెలసిన బాలాజీ ఆలయ నిర్మాణానికి గత నెలలో ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అయిదు లక్షల రూపాయల విరాళాన్ని అందిస్తానని ప్రకటించారు ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం ఐక్యతా ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి ఆలయ నిర్వాహకులు పూజారి తరును స్వామికి మొదటి విడతలో భాగంగా రెండు లక్షల యాభై వేల రూపాయల చెక్కును అందించారు ఆలయ నిర్మాణానికి అన్ని విధాలుగా సహకరిస్తున్నా రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా వర ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దైవ0దిక జీవితంలోభక్తిని ప్రతి ఒక్కరు భాగం చేసుకోవాలని అప్పుడే మనం చేయబోయే మంచి పనులలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా విజయం సాధిస్తామని అన్నారు ఆలయ .నిర్మాణ పనులు నాణ్యతగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకు రావాల్సిందిగా ఆలయ నిర్వాహకులకు సూచించారు కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు. రమేశ్.నాయక్.కొండల్.రాహుల్ నాయక్.స్వామి.రాజు.రవితో పాటు తదితరులున్నారు

# అంగన్వాడి పాఠశాల ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ

### సర్పంచ్ ఎముక జంగయ్య



కల్వకుర్తి, వార్త మిర్రర్ : గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు సర్పంచ్ ఎముక జంగయ్య అన్నారు. శుక్రవారం గ్రామంలోని 3 లక్షల రూపాయల వ్యయంతో అంగన్వాడి ప్రహరీ గోడ నిర్మాణం, 1.51 లక్షల రూపాయలతో కిచెన్ షేడ్,50 వేల రూపాయలతో మరుగుదొడ్డి నిర్మాణానికి సర్పంచ్ ఎముక జంగయ్య, స్థానిక ఎంపీటీసీ శోభ శేఖర్ రెడ్డి తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎముక జంగయ్య మాట్లాడుతూ గ్రామంలో పర్యావరణ పరిరక్షణతో పాటు పరిసరాల పరిశుభ్రత, హారితహరం, తాగునీరు, విద్యకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. గతంలో అంగన్వాడి భవనానికి మరమ్మతులు చేయించి శో భయమానంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. స్థానిక పార్లమెంటు సభ్యులు పోతుగంటి రాములు నిధుల నుండి 3 లక్షల రూపాయలు ప్రహరీ గోడ నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందనీ, అలాగే స్థానిక ఎంపిటిసి శోభా శేకర్ రెడ్డి నిధుల నుండి 1.51 లక్షల రూపాయలు కిచెన్ సెట్ కోసం, ఎన్ఆర్ఈజీఎస్ నుంచి 50,000 వేల రూపాయలు మరుగు దొడ్డి నిర్మాణం కోసం నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే జీ. జైపాల్ యాదవ్, ఎం.పీ పోతుగంటి రాములు సహాయ, సహకారాలతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని సర్పంచ్ ఎముక జంగయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పి.పాండు గౌడ్, వార్డు మెంబర్లు కే. రవి గౌడ్, ఆంజనేయులు, గౌడ సంఘం అధ్యక్షులు పి.జంగయ్య గౌడ్, అంగన్వాడి టీచర్ వి.లక్ష్మమ్మ, మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ జి. ఆనంద్, భవాంతిక ఫర్టిలైజర్స్ మేనేజర్ ముత్యాల రమేష్, ఎముక మహేష్, కాంట్రాక్టర్ వరప్రసాద్, ఆశ వర్కర్ సదాలక్ష్మి, రామస్వామి, ఇదమయ్య సైదులు తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా నిర్మిస్తున్న స్విమ్మింగ్ ఫూల్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 21 : వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఫేస్ 4 నందు దాదాపు 4 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న స్విమ్మింగ్ ఫూల్ పనులను ఈ రోజు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ వనస్థలిపురం నందు అనేక పార్కులు చేయడం జరిగిందని తెలిపారు. యువకుల కోసం క్రీడా మైదానాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో రెడ్ ట్యాంక్ దగ్గర నూతనంగా స్విమ్మింగ్ ఫూల్ నిర్మించి అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది అని తెలిపారు. అలాగే హస్తినపురం డివిజన్ పరిధిలోని జయకృష్ణ ఎంక్లేవ్ నందు కూడా స్విమ్మింగ్ ఫూల్ నిర్మించడం జరుగుతుంది అని తెలిపారు .ప్రజలు ఆరోగ్యంగా ఉండాలి అంటే స్విమ్మింగ్ మంచి వ్యాయాయం అని తెలిపారు. అతి త్వరలో పేద,మధ్య తరగతి ప్రజలకు అందుబాటులోకి స్విమ్మింగ్ ఫూల్ వస్తుంది అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి,డివిజన్ తెరాస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్, నాయకులు సంజయ్,ఆనంద్ రాజ్,రాజు,జైపాల్ రెడ్డి,పొగుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు



## బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించిన ఐక్యత ఫౌండేషన్

### చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి

తలకొండపల్లి వార్తా మిర్రర్ న్యూస్ అక్టోబర్ 21 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామం చుక్క గుట్ట తండా లో ఇటీవల మరణించిన పాత్లావత్ గోగ్యా నాయక్ హార్ట్ ఎటాక్ తో మరణించడం గ్రామ సర్పంచ్ అలివేలమ్మ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలియజేయడం జరిగింది వాళ్ళ కుటుంబానికి పాత్లావత్ చంద్రమ్మ కి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యువ నాయకుడు విజయ్ రెడ్డి వీరన్న పల్లి సర్పంచ్ నాగమణి లింగం గౌడ్ ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్ మేక భరత్ రెడ్డి భాగం మహేష్ మిన్నాల వినయ్ గ్రామ యువకులు కే సుధాకర్ జి శివకుమార్ సతీష్ రమేష్ శ్రీను వెంకట్ రెడ్డి పాల్గొన్నారు

## గీత కార్మికుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

### గౌడ సంఘం నాయకులు నీళ్ల లింగస్వామి గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ : హైదరాబాదులో నిర్వహిస్తున్న పదివేల మంది గీత కార్మికులతో ఆత్మీయ సమ్మేళనానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని కోరారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌడ సంఘాల జేఏసీ అధ్యక్షులు సుంకరి మల్లేష్ గౌడ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మునుగోడు నియోజకవర్గ గౌడ సంఘం నాయకులు పాల్గొననున్నారు



## అభివృద్ధి సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి

తలకొండపల్లి వార్తా మిర్రర్ న్యూస్ అక్టోబర్ 21 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం కేంద్రంలో హైస్కూల్ పరిధిలో క్రీడా గ్రౌండ్లో లో వర్షం నీరు వచ్చి బురదగా మారడం వలన గ్రామ యువకులు ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకి రెడ్డి వరప్రసాద్ రెడ్డికి చెప్పిన వెంబడే 20 ట్రాక్టర్ల మొరం పోయించడం జరిగింది గ్రామ యువకులు ఐక్యత ఫౌండేషన్ అభినందించారు విజయ్ మాట్లాడుతూ తలకొండపల్లి మండలంలో రాబోయే రోజుల్లో ఇంకా ఎక్కువ కార్యక్రమాలు చేయాలని కోరుకుంటు ఐక్యత ఫౌండేషన్ అండగా ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎనుముల శ్రీశైలం శ్రీకాంత్ నాగరాజు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్ లింగం గౌడ్ మేక భరత్ రెడ్డి లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



## మేడిపల్లిమండల ఎం.ఆర్.పి.ఎస్. కన్వీనర్‌గా ప్రేమ్‌సాగర్

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 21: తేదీ.21-10-2022 రోజున మంధ కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్..శ్రీ కాషవత్తుల లక్ష్మి రాజాం మాదిగ. మేడిపల్లి మండల కేంద్రంలో MRPS మండల కన్వీనర్ గా కొండాపూర్ గ్రామనికి చెందిన డప్పు ప్రేమ్ సాగర్ కొండాపూర్ .కో కన్వీనర్ గా వల్లంపెల్లి గ్రామానికి చెందిన కూటికెలా మల్లేష్ ను నియమించడం జరిగింది..ఇట్టి కార్యక్రమంలో MRPS లీగల్ అడ్వాజర్.. శ్రీ బొడ్డు నరేష్ .మరియు శ్రీ పాలేపు బాలు మాదిగ .చిట్యాల గౌతమ్ మాదిగ చెప్పెల్లి చంటి మాదిగ చిట్యాల ప్రవీణ్ మాదిగ,గడ్డల గంగా నరేష్ మాదిగ,.మరియు తదితరులు.. పాల్గొన్నారు..

# పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం వేడుకలు

## సీఐ జాల ఉపేందర్.. జడ్పిటిసి అనురాధ పత్య నాయక్



ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 21 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మున్సిపాలిటీ పరిధిలో పోలీస్ అమరవీలను గుర్తు చేసుకుంటూ వారికి నివాళు లర్పించిన నాయకులు పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో సిఐ జాల ఉపేందర్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సే ఊపిరిగా ప్రజల కొరకు మీ ప్రాణాలనే పణంగా పెట్టిన పోలీసు యోధులారా మీ త్యాగం వెలకట్టలేనిది విధినిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరులకు జోహార్లు అర్పించిన అమనగల్లు జడ్పీటిసి అనురాధ పత్య నాయక్, సి ఐ. జాల ఉపేందర్ ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుమార్,వర్కింగ్ ప్రసిడెంట్ చుక్క నిరంజన్,డైరెక్టర్ రమేష్ నాయక్,సీనియర్ నాయకులు పద్మశాలి సంగం అధ్యక్షులు ఎంగాలి బాలకృష్ణ,ఉప్పల రాములు, ముక్కెరి కృష్ణయ్య, గుత్తి బాలస్వామి,ఖలీల్ బాయ్,యూత్ వింగ్ ప్రసిడెంట్ వడ్డే వెంకటేష్,వైస్ ప్రసిడెంట్ పూసల భాస్కర్, కార్యదర్శి వడ్డెమోని శివ,కృష్ణవేణి,ప్రధాన కార్యదర్శి ఏనుముల రమేష్, మాజీ వార్డ్ మెంబర్స్ పూసల సత్యం,అల్లాజీ,వసుపుల సాయిలు,పరమేష్,మల్లేష్ నాయక్,కొమ్ము ప్రసాద్, విటయిపల్లి రమేష్, ఎస్సీ సెల్ లండం యాదయ్య, శేఖర్,భీమయ్య,రైసల్,గణేష్ కోట కృష్ణయ్య,తెరాస కార్యకర్తలు పాల్గొన్నారు



## పోలీసుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వాళ్లకు నివాళులర్పించిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి, మాజీ వార్డ్ నెంబర్ వస్పూల సాయిలు

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 21 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో పోలీస్ అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకొని వాళ్లకి నివాళులర్పించిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో గుత్తి బాలస్వామి. మాజీ వార్డ్ నెంబర్ వస్పుల సాయిలు. కోట కృష్ణయ్య. కొమ్ము ప్రసాద్. పిఎసిఎస్ డైరెక్టర్ ఏనమల్ల రమేష్. జంగారెడ్డిపల్లి పరమేష్. వస్పుల గిరి. ఆర్ఎంపీ డాక్టర్ మల్లేష్. మల్లేష్ నాయక్. తదితరులు పాల్గొన్నారు

## ఆమంగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి ఆధ్వర్యంలో కాలే విక్రమ్ జన్మదిన వేడుకలు



ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 21 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సిపాలిటీ మూర్తోజా పల్లి యువ నాయకులు కాలే విక్రమ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో అమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్, అమనగల్ రైతు బంధు సమితి అధ్యక్షులు నిట్ట.నారాయణ,అమనగల్ టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్,జైరామ్ నాయక్, వెంకటయ్య,గుత్తి బాలస్వామి, భీమయ్య,ఆంజనేయులు, పరమేష్, నరేందర్, ప్రసాద్, శివ,సందీప్, రైసల్ తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి నివాళులు అర్పించి, ఆర్థికసాయం అందజేసిన మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి



చిట్యాల వార్త మిర్రర్: చిట్యాల పట్టణంలోని మూడవ వార్డు, బాలాజీ నగర్ లో అనారోగ్యంతో మృతి చెందిన కొంగరి శేఖర్ (61) మృతదేహానికి చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నిరుపేద పద్మశాలి కుటుంబానికి చెందిన శేఖర్ మృతి పట్ల ఆయన తీవ్ర సంతాపం తెలిపారు మృతుని భార్యకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి ఉదారతను చాటుకున్నారు. కుటుంబానికి అన్ని విధాలా ప్రభుత్వం నుండి సహకారం అందేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా చైర్మన్ హామీ ఇచ్చారు. ఆయన వెంట మునిసిపల్ వైస్ చైర్మన్ కూరెల్ల లింగస్వామి, చిట్యాల పిఎసిఎస్ వైస్ చైర్మన్ మెండే సైదులు, తెరాస పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య నాయకులు జిట్ట బొందయ్య, సిల్వేరు శేఖర్, రుద్రవరం యాదయ్య, వరకాంతం నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు.

## శేపూరి రవీందర్ నీ కలిసి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు



చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మున్సిపాలిటీలోని గల భారతీయ జనతా పార్టీలో చేరిన 1 వ వార్డు కౌన్సిలర్, మాజీ జెడ్పిటిసి శేపూరి రవీందర్ ని నకిరేకల్ నియోజక బీజేపీ నాయకులు నియోజక వర్గ కన్వీనర్ మైల నర్సింహా సారథ్యంలో వారిని కలిసి పార్టీలోకి ఆహ్వానిస్తూ , సన్మానించారు.నియోజక వర్గంలో బీజేపీ అభివృద్ధి కి,నియోజక వర్గం కాషాయ మయం చేస్తూ ,పార్టీ కార్యకర్తలకు ఎల్ల వేళలా అందుబాటులో ఉంటానని రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గ్రామీణ , పట్టణ అధ్యక్షులు పొట్లపల్లి నర్సింహా,కురెళ్ళ శ్రీను, పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, ఉపాధ్యక్షుడు పాల రవివర్మ,దళిత మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న, కిసాన్ మోర్చ నియోజక వర్గ కన్వీనర్ జిట్టా క్రిష్ణ సీనియర్ నాయకులు చికిలంమెట్ల అశోక్,సుంచు శ్రీను. పాల శివ.పాపని వాసుదేవ్ , కొండే నరేష్,సతీష్,వంశీ,రాహుల్,గిరి, అభినవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 3.00.000 రూపాయలు పూసల సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

### 1.00.000 రూపాయల చెక్కును అందజేసిన ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి



ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 21 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ పట్టణంలో పూసల సంఘం కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు గత నెలలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి వెళ్లి వారి సంచార జీవన విధానాన్ని ,పరిస్థితులను గురించి విన్నవించుకోగా అసంపూర్తిగా బేస్మెంట్ వరకే ఉన్న కమ్యూనిటీ భవన నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీ మేరకు ఈరోజు ఒక లక్ష రూపాయలను పూసల సంఘం కమిటీ సభ్యులకు ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి చెక్కు ద్వారా అందజేయడం జరిగింది ఈ సందర్భంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణ కమిటీ సభ్యులు ఫౌండేషన్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అధ్యక్షులు వెంకటేష్, మాజీ వార్డ్ మెంబర్ సత్యం,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్, సత్యం,కొండల్,రమేష్ , మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నివాళులర్పించిన ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్

అమంగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 21 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో పోలీసుల త్యాగాలను గుర్తించేసుకుంటూ వాళ్లకు నివాళు లర్పించిన ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్ ఈ కార్యక్రమంలో కోటగిరి యాదవ్ మాట్లాడుతూ ఇండో టిబెటన్ 1958లో మొట్ట మొదటి సారిగా పోలీస్ క్యాంపు పైన ఉగ్రవాదుల దాడి జరిగినది. అప్పుడు భారతదేశ ప్రధానిగా జవహర్లాల్ నెహ్రూ ఉన్నారు అప్పుడు ఈయొక్క మరణ కాండం చూసి యావత్ భారతం దిగ్భ్రాంతికి గురి అయినది ఆనాటి నుండి ఈనాటి వరకు అక్టోబర్ 21 పోలీస్ సంస్కరణ దినోత్సవం జరుపుకుంటున్నారు. అదేవిదంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఉన్నపుడు మహబూబ్నగర్ ఎస్ పి పరదేశి నాయుడు సోమశిల దగ్గర నక్సల్స్ మందుపతారకు తమ విలువేనా ప్రాణాలు బలి అయినారు. మరియు హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో అప్పటి ఐజీ కె ఎస్ వ్యాస్ నక్సల్స్ తూటాలకు బలైనారు అదేవిదంగా యువ ఐపీఎస్ అధికారి సిహెచ్. ఉమేష్ చంద్ర ఎస్ ఆర్ నగర్ చౌరస్తా వద్ద నక్సల్స్ జరిపిన కాల్పులు అయన వీర మరణం చెందినారు ఇంకొక్క ఐపీఎస్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్ ఇదేవిధంగా నక్సల్స్ తూటాలకు బలైనారు ఈ



యొక్క ఐపీఎస్ ఆఫీసర్లే కాకుండా ఎంతోమంది పోలీసులు వీరమరణం పొందినారు వారికి ఇవే మా జోహార్లు అర్పిస్తున్నాం ఈకార్యక్రమంలో అమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్ అమనగల్ రైతు బంధు సమితి అధ్యక్షులు నిట్ట నారాయణ ,వర్కింగ్ ప్రసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్. జైరామ్ నాయక్, వెంకటయ్య,బీమ్మయ్య, ఆంజనేయులు, పరమేష్,నరేందర్, ప్రసాద్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.






### తెలంగాణలోని సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ లేవని తెలిపారు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా పైళ్ళ శేఖర్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి ప్రతి ఒక్క లబ్ధిదారునికి చేరుతున్నాయని ప్రజలకు వివరించారు మునుగోడు లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు. ర్యాకల శ్రీనివాస్. భువనగిరి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగం పాండు సింగిల్ విండో మాజీ చైర్మన్ బలుగూరి మధుసూదన్ రెడ్డి నీల ప్రకాష్ సిపిఎం సిపిఐ నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



### మునుగోడులో గొల్ల కురుమలే బిజెపికి గుణపాఠం చెప్తారు

#### కురుమ యువ చైతన్య జిల్లా ప్రధాన కార్యదర్శి ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నిక ముందే గొర్రెల పంపిణీ పథకం ప్రభుత్వం నల్లగొండ యాదాద్రి జిల్లాలకు పైలట్ ప్రాజెక్ట్ తో గొల్ల కురుమలకు నగదు బదిలీ ప్రకటించింది ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఓర్వలేని బిజెపి నాయకులు. ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి గొర్రెల పంపిణీ పథకం కింద లబ్ధిదారులకు నగదు బదిలీ వేయడాన్ని అడ్డుకున్న బిజెపిని మునుగోడు గొల్ల కురుమలే తగిన బుద్ధి చెప్తారు అన్నారు మునుగోడు ఉప ఎన్నికల్లో గొల్ల కురుమలు ప్రతిజ్ఞ చేసి బిజెపికి డిపాజిట్ కూడా రాకుండా చేస్తామని హెచ్చరించారు.



### ఇంటింటి ప్రచారంలో ప్రజలు సంక్షేమానికే మద్దతు టిఆర్ఎస్ గెలుపు తథ్యం

#### సింగిల్ విండో మాజీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా పైళ్ళ శేఖర్ రెడ్డి ఆదేశానుసారం జై కేసీఆర్ గ్రామంలో ఇంటింటికి ప్రచారం లో ప్రజలతో కారు గుర్తుకు ఓటు వేయాలని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్ భువనగిరి మండల ప్రధాన కార్యదర్శి నీళ్ల ప్రకాష్ టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

### ఎన్ని కుట్రలు చేసినా కూసుకుంట్ల విజయాన్ని ఆపలేరు

#### టిఆర్ఎస్ వై గ్రామ శాఖ కార్యదర్శి కొండ నవీన్‌గౌడ్



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : ఎవరు ఎన్ని కుట్రలు చేసినా మునుగోడు లో గెలిచేది నిలిచేది టిఆర్ఎస్ పార్టీ నేనని టిఆర్ఎస్ వై గ్రామ శాఖ కార్యదర్శి కొండ నవీన్ గౌడ్ అన్నారు. మునుగోడు గడ్డమీద కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయాన్ని ఎవరు అడ్డుకున్న ఎన్ని కుట్రలు చేసినా మంచి అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తాడని పేర్కొన్నారు. డబ్బు ప్రలోభాలకు మభ్యపెడుతూ ప్రజలను మోసం చేయడానికి వస్తున్న మతతత్వ పార్టీలను తరిమికొట్టాలని అన్నారు



### ముమ్మరంగా సాగుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రచారం

నాంపల్లి అక్టోబర్ 21 వార్త మిర్రర్ : నాంపల్లి మండలం దేవత్ పల్లి గ్రామంలో నాంపల్లి క్లస్టర్ సమన్వయకర్త, పిసిసి మెంబర్, పిఎసిఎస్ చైర్మెన్ డా" దుదిపాల వేణుధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సోదరి పాల్వాయి స్రవంతి రెడ్డి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. రెండు పార్టీలతో ప్రజలకు పొంచివున్న ప్రమాదాన్ని వివరిస్తూ అధికార పార్టీలకు ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పాలని కోరారు. ప్రజల స్పందన చూస్తుంటే కాంగ్రెస్ భారీ మెజరిటితో గెలువబోతిన్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి చమాల కిరణ్ కుమార్ రెడ్డి, చిన్న అడిషర్లపల్లి సర్పంచ్ శ్రీరాములు, కొల్ ముంతల్ ఫడ్ సర్పంచ్ రవి, ఎన్ ఎస్ యు ఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్, సయ్యద్ మొయిన్ పాషా, ఆంజనేయులు, చారి, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు ...

# ప్రజలను మోసం చేసిన రాజగోపాల్‌రెడ్డికి గుణపాఠం చెప్పాలి

### మునుగోడు ప్రజలకు టిఆర్ఎస్ పార్టీ అండ..

### సర్వేల్ లో ప్రచారం చేపట్టిన టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సతీమణి అరుణ..

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మునుగోడు ప్రజలను మోసం చేసిన రాజగోపాల్ రెడ్డికి సరైన గుణపాఠం చెప్పాలని టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని సతీమణి అరుణ కోరారు. సేవ చేసే నాయకుడిగా పేరొందిన ప్రభాకర్ రెడ్డి సేవ చేసే అవకాశం మునుగోడు ప్రజలు ఇవ్వాలని ఆమె పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని సర్వేల్ గ్రామంలో ఇంటింటికి తిరిగి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడారు మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తన సొంత స్వలాభాల కోసమే పార్టీ మారారని ప్రజలను మోసం చేస్తున్న రాజగోపాల్ రెడ్డికి ఉప ఎన్నికల్లో ప్రజలంతా గుణపాఠం చెప్పాలని ఆమె కోరారు. మునుగోడు నియోజకవర్గ ప్రజలకు టిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని, టిఆర్ఎస్ గెలిస్తేనే సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు నిర్విరామంగా కొనసాగుతాయని తెలిపారు. ప్రజాసేవ చేసే సేవకుడిగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. సర్వేల్ గ్రామానికి విచ్చేసిన



అరుణను టిఆర్ఎస్ మహిళా నాయకురాలు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్, సర్పంచ్ కట్టెల బిక్షపతి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కుమార్తె రమ్య, టిఆర్ఎస్ మహిళా నాయకురాలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మునుగోడు ప్రజలు మరోసారి మోసపోరు కచ్చితంగా టిఆర్ఎస్‌ని గెలిపిస్తారు

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 21 : మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గంగపురం లక్ష్మీనరసింహ రెడ్డి, నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి అందుగుల సత్యనారాయణ, స్థానిక టిఆర్ఎస్ నాయకులతో కలసి పసునూరు గ్రామంలో గడప,గడప కు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా పాండురంగా రెడ్డి ఓటర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో టిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులతో తెలంగాణను అగ్రగామిగా నిలిపిన టీఆర్ఎస్ కు ఓటు వేసి మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవాలని.. బీజేపీని నమ్మిమోసపోయినా బీజేపీ పార్టీ అభ్యర్థి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డిని విశ్వసించినా గోసపడుతామని నరేంద్ర మోడీ దుర్మార్గపు పాలనను బలపరిచిన వాళ్ళము అవుతామని అన్నారు మునుగోడు సర్వతో ముఖాబి వృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో స్థానిక టిఆర్ఎస్ నాయకులు సైదులు, సత్యనారాయణ, గోవింద్, వెంకటేష్, నాగరాజు,అన్వర్,సంజీవ తదితరులు పాల్గొన్నారు.



## గిరిజనుల ఆరాధ్య దేవత సిత్ల భవానికి ప్రత్యేక పూజలు



### మునుగోడులో టిఆర్ఎస్ గెలుపు ఖాయం..

### మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్..

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : పల్లగట్టుతండాలో గిరిజనుల ఆరాధ్య దేవత సిత్ల భవాని మాతాని దర్శించుకొని టిఆర్ఎస్ ప్రభుత్వం ఘన విజయం సాధించాలని గిరిజనులతో ప్రత్యేక పూజలు నిర్వహించిన పల్లగట్టు తండా ఉపఎన్నికల ఇంచార్జ్ మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్.కేసీఆర్ గిరిజనుల ఆరాధ్యదైవం అని వారు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవని గుర్తు చేశారు, కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బారి మెజారిటీతో గెలుపొందలని మా దైవం సిత్ల భవాని దేవతకు పూజలు చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్, ట్రైకర్ చైర్మన్ రాంచంద్రు నాయక్, జి,సి,సి, చైర్మన్ వాల్య నాయక్, ఫ్రొఫెసర్ రమణ, జాన్ రాథోడ్,ఎంపీటీసీ నరేష్, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు

## గౌడన్నలకు అండగా ఉండే టిఆర్ఎస్‌నే గెలిపించాలి

### కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : గౌడన్నలకు అండగా ఉంటూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా గీత కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ.వారి పక్షాన నిలుస్తున్న ఏకైక నాయకుడిగా సీఎం కేసీఆర్ నిలిచిపోతారని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ అన్నారు. గౌడన్నలకు అనునిత్యం అండగా నిలిచే టిఆర్ఎస్ పార్టీని మునుగోడు ఉప ఎన్నికల్లో గెలిపించాలని అన్నారు.శుక్రవారం మండలంలోని పుట్టపాకలో గౌడన్నలతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి మాట్లాడారు.రాష్ట్రంలో సబ్బండ వర్గాల ప్రజలకు టిఆర్ఎస్ పార్టీ తో ఏదో ఒక సంక్షేమం రూపంలో ప్రయోజనం చేకూరుతుందని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే గీత కార్మికులకు ప్రభుత్వం పింఛన్ ఇస్తుందని అన్నారు. గ్రామంలోని గౌడన్నలంతా సీఎం కేసీఆర్ బలపరిచిన టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే సంక్షేమం మరింత చేరువవుతుందని తెలిపారు. కాంగ్రెస్, బిజెపి ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని తెలిపారు.టిఆర్ఎస్ గెలుపు అనంతరం పుట్టపాక గ్రామానికి చెందిన గౌడ సంఘానికి సీఎం కేసీఆర్ సహకారంతో 25 లక్షల రూపాయల నిధులను మంజూరు ఇస్తామని హామీ ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో పుట్టపాక టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పరదేశి, గ్రామ శాఖ అధ్యక్షులు గాలయ్య, సిపిఎం నాయకులు పెద్దులు,మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ గౌడ్, ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజేశం గౌడ్, గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు శంకర్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు అనిల్, దారిశెట్టి రాజేష్, సాయి రెడ్డి, తోట శ్రీనివాస్, దేవా మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వాయి స్రవంతిని అత్యధిక భారీ మెజారిటీతో గెలుపొందించండి



### కేతావత్ భీల్యా నాయక్, ప్రకాష్ రెడ్డి


మర్రిగూడ అక్టోబర్ 21 వార్త మిర్రర్ : దేవరకొండ కాంగ్రెస్ నాయకులు టీపిసిసి మెంబర్ కెతావత్ బీల్యా నాయక్, భూపాలపల్లి జీల్లా అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి శుక్రవారం నాడు మర్రిగుడ మండల పరిధిలో లెంకలపల్లి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ పక్షాన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ములుగులో మా సమ్మ క లాంటి సీతక్క కు తోడుగా సారక్క లాంటి స్రవంతి నీ గెలిపించి శాసన సభ కు పంపవలసిన బాధ్యత మునుగోడు నియోజకవర్గ ప్రజలపై ఉందని ఆయన తెలియజేశారు. పాల్వాయి స్రవంతి గెలిస్తే మునుగోడు నియోజకవర్గంలో ప్రజలకు అభివృద్ధితోపాటు,సమస్యలు పరిష్కరించ బడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాస్, నర్సింహ,పగ్గిళ్ళయాధయ్య, నగేశ్, రవి, మెతిరాం, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాకర్షక పథకాలు ప్రకటించేందుకే.. ఆలస్యంగా గుజరాత్ ఎన్నికలు

### బీజేపీపై సీతారాం ఏచూరి మండిపాటు

అగర్తల: ఓటర్లను ఆకట్టుకునేలా ప్రజాకర్షక పథకాలు ప్రకటించేందుకే గుజరాత్ ఎన్నికల తేదీలను ప్రకటించలేదని బీజేపీపై సీపీఐ(ఎం) జనరల్ సెక్రెటరీ సీతారాం ఏచూరి మండిపడ్డారు. అగర్తలలో శుక్రవారం నిర్వహించిన బహిరంగ సమావేశంలో ఆయన త్రిపుర ఎన్నికల ప్రచారాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. వచ్చే ఏడాది జనవరి 8న హిమాచల్ ప్రదేశ్, ఫిబ్రవరి 18న గుజరాత్ అసెంబ్లీ గడువు ముగుస్తున్నాయని, కానీ..కేంద్ర ఎన్నికల సంఘం హిమాల్‌చల్ ప్రదేశ్ ఎన్నికల తేదీలను ప్రకటించి, గుజరాత్‌ను పక్కకు పెట్టేసిందన్నారు. తన పొలిటికల్ ఫండ్‌ను ఓటర్లను కొనేందుకు బీజేపీ దుర్వినియోగం చేస్తున్నదన్నారు. పార్లమెంట్, కోర్టులు, ఎలక్షన్ కమిషన్ తమకు మద్దతు ఇచ్చేలా కేంద్ర సర్కారు ఒత్తిడి తెస్తున్నదని మండిపడ్డారు. ఎన్నికల్లో ఓడిపోయినా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కాషాయపార్టీ కొత్త సంస్కృతిని తెరమీదకు తెచ్చిందని, బీజేపీని వ్యతిరేకించేవారిపై సీబీఐ, ఈడీలాంటి దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతున్నదన్నారు.






# దళిత ఆత్మీయ సమ్మేళనం

**బీజేపీని కూకటివేళ్లతో పెకలించా.. మోడీ షా కుట్రతో ఉపఎన్నిక**

**దళితులంతా టిఆర్ఎస్ వైపే..ప్రభుత్వ విప్ చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్**



మునుగోడు.వార్త మిర్రర్ : దళిత వ్యతిరేక సిద్ధాంతాలు అవలంబించే బిజెపి ఆర్ఎస్ఎస్ లను భారతదేశంలో కూకటివేళ్లతో సహా పెకలించి వేయాలని ప్రభుత్వ విప్ చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొంపల్లి గ్రామంలో జరిగిన దళిత ఆత్మీయ సమ్మేళనం నికి ఆయన హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో బిజెపి బలపడితే దళితులకు అత్యంత ప్రమాదం ఉందని ఆందోళన వ్య క్తం చేశారు ఉత్తరప్రదేశ్ మధ్యప్రదేశ్ గుజరాత్ రాష్ట్ర లలో దళితులపై జరిగే దాడులే ఇందుకు నిదర్శనమన్నారు తెలంగాణ రాష్ట్రం లో అస్థిరత ఏర్పరచడానికి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ద్వారా ఉప ఎన్నికకు తెరలేపారని విమర్శించారు కెసిఆర్ ప్రకటించిన భారత రాష్ట్ర సమితి జాతీయ పార్టీతో బీజేపీ లో వణుకు మొదలైంది అన్నారు దేశవ్యాప్తంగా బి ఆర్ఎస్ పార్టీ బలపడకుండా ఉండడానికే మోడీ షాలు కుట్ర చేసి ఉప ఎన్నిక తెచ్చారని ఆరోపించారు ఎనిమిదేళ్ల లోనే తెలంగాణ సాధించిన ప్రగతిని చూసి ప్రధాని ఓర్వలేక పోతున్నాడని అన్నారు స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు గడిచినప్పటికీ రాష్ట్రాలు ఎందుకు అభివృద్ధి పథంలో నడవటం లేదని ప్రశ్నించారు బి ఆర్ ఎస్ పార్టీ స్థాపన ద్వా రా అన్ని రాష్ట్రాలలో తెలంగాణ సంక్షేమ పథకాలు అమలు కావాలన్నదే కెసిఆర్ లక్ష్యమన్నారు 18 వేల కోట్లకు అమ్ముడు పోయిన రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గానికి చేసింది శూన్యమన్నారు దళితులను అభివృద్ధి చేసింది కేసీఆర్ అని ఆ విషయం దళితులంతా గ్రహించాలని సూచించారు దళితుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం దేశానికే ఆదర్శం అన్నారు దళితుల పట్ల కేసీఆర్ కు ఉన్న గౌరవంతోనే హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు పూనుకున్నారని గుర్తు చేశారు రాష్ట్ర పరిపాలన భవనం సచివాలయానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నామకరణం చేసి దళితుల పట్ల తన చిత్తశుద్ధిని మరోసారి చాటుకున్నారని అన్నారు మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు అనంతరం ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ సహకారంతో బహూకరించిన ల్యాప్ టాప్ ను పేద విద్యార్థిని జీడిమెట్ల మానస కు అందజేశారు కొంపల్లి ఎన్నికల ఇన్చార్జి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్ అధ్యక్షతన జరిగిన దళిత సమ్మేళన కార్యక్రమంలో నకిరేకల్ శాసనసభ్యుడు చిరుమర్తి లింగయ్య జుక్కల్ శాసన సభ్యుడు హనుమంతు షిండే ఖమ్మం జడ్పీ చైర్మన్ హరిసింగ్ నాయక్ వేణుగోపాల్ రెడ్డి కొంపెల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బోయ పర్తి సురేందర్ కల్వకుంట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు సింగపంగ అశోక్ బోయ పర్తి సైదులు వార్డు సభ్యుడు సంకు గిరి ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యావంతుడి వినూత్న ప్రచారం

**బాండ్ పేపర్ తో విస్తృత ప్రచారం**



మునుగోడు.వార్త మిర్రర్ : మూడు నియోజక వర్గ ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన పులిపలుపుల గ్రామానికి చెందిన కంభంపాటి సత్యనారాయణ ప్రజాపతి బాండ్ పేపర్ తో వినూత్న ప్రచారం నిర్వహిస్తున్నారు తన ఎన్నికల గుర్తు అయిన గ్యాస్ సిలిండర్ పై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ స్థాపించిన బి ఆర్ ఎస్ పార్టీ కి భవిష్యత్తులో 50 ఎంపీ సీట్లు రావాలంటే ఒక్క మునుగోడు సీటు వదులుకోవాలని విజ్ఞప్తి చేశారు బిజెపి ప్రభుత్వాన్ని కేంద్రం లో గద్దె దించాలని కేసీఆర్ లక్ష్యం నెరవేరాలంటే సామాన్యుడిగా తనను మునుగోడులో గెలిపిస్తే బి ఆర్ ఎస్ కు అద్భుత భవిష్యత్తు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు ముఖ్యమంత్రి కేసీఆర్ తన అభ్యర్థనను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు

# ఎన్ని కోట్లు ఖర్చు చేసిన టిఆర్ఎస్ గెలవదు బీజేపీనే గెలుపు

**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి.. మండలంలో ఎన్నికల ప్రచారం**



మునుగోడు.వార్త మిర్రర్ :వందల వేల కొట్ల రూపాయలు ఖర్చు పెట్టిన హుజురాబాద్, దుబ్బాకలో టిఆర్ఎస్ పార్టీ గెలవలేదని ఆ పార్టీకి మునుగోడు లో కూడా అదే పరిస్థితి వస్తుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చల్మెడ కోతులారం తదితర గ్రామాలలో ఉప ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ లకు కోట్ల రూపాయలు పెట్టి ప్రజాప్రతినిధులనకొని గెలుస్తానని టిఆర్ఎస్ అనుకుంటుందికానీ ప్రజలు చాలా చైతన్యవంతులన్నారు. ఒక ముఖ్య మంత్రి ఒక గ్రామ స్థాయి లో భుత్ కి ఇంచార్జి గా ఉన్నదంటే నే టిఆర్ఎస్ పార్టీ ఎంత దిగజారిపోయిందో తెలుస్తుందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలు స్తంభింపచేసి మొత్తం మునుగొడులోనే మకాం వేశారని మార్కెట్ లో గొర్రెలను కొన్న మాదిరిగా ప్రజాప్రతినిధులను కొనుగోలు చేస్తున్నారనీ మునుగోడు ఓటర్లు అలా అమ్ముడు పోరని ప్రజాస్వామ్యానికి పట్టం కపడతారని ఆశిస్తున్నానన్నారు. ఉద్యమ చరిత్ర ఉన్న నల్లగొండ జిల్లా అలాంటి ఉద్యమ చరిత్ర ఉన్న ప్రాంతంలో డబ్బులు పనిచెయ్యవని టిఆర్ఎస్ పార్టీకి ఓటర్లు బుద్ధి చెబుతారన్నారు. కేసీఆర్ కుటుంబానికి మంత్రులు, ఎమ్మెల్యేలు బానిసలుగా ఉన్నారని విమర్శించారు. నల్లగొండ జిల్లాలో 2017-18లో ఫ్లోరైడ్ నిర్మూలన కోసం 800 కోట్లు కేంద్రం ఇచ్చిందని ఒక వేళ అవి వాటి కోసం ఖర్చు చేయకుంటే కేసీఆర్ కుటుంభంలోకి పోయాయా అని ప్రశ్నించారు. నరేంద్ర మోడీ కేంద్రం నుంచి ట్రాక్టర్లు ఇస్తే మీ టిఆర్ఎస్ నాయకులకు పంచుకున్నారని విమర్శించారు. తెలంగాణ లో అసైన్డ్, బంజరు భూములు కనిపిస్తే కబ్జా చేస్తున్నారని తెలిపారు. బతికున్న వారికి సమాదులు కట్టడం టిఆర్ఎస్ యొక్క దిగజారిన నీచ సంస్కృతి కి నిదర్శనం అన్నారు. రిటర్నింగ్ ఆఫీసర్ తో కుమ్మక్కై గుర్తులు కేటాయించకుండా చేశారని ఆరోపించారు. ప్రజా స్వామ్యాని టిఆర్ఎస్ పార్టీ బొందపెట్టాలనికుంటుంది కానీ కేంద్ర ఎన్నికల సంఘం ప్రజాస్వామ్యం ని కాపాడింది అన్నారు. అధికారులు జాగ్రత్తగా ఉండాలని టిఆర్ఎస్ పార్టీ వత్తిడి వల్ల తప్పులు చేస్తే ఇబంధులు ఎదుర్కొంటారని హెచ్చరించారు. దేశం కోసం ప్రాణాలు ఇచ్చే చరిత్ర బీజేపీ ది వారి కి సమాధులు కడతారా.. అని ప్రశ్నించారు మీకు మీ కుటుంబమే పెద్ద కావచ్చు కానీ నాకు భారత దేశమే పెద్ద కుటుంబం అన్నారు టిఆర్ఎస్ ఓట్ల కొనుగోలుకు అడుగడుగున బిజెపి కార్యకర్తలు నిలబడాలని పిలుపునిచ్చారు బిజెపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు ఆయన వెంట నాయకులు వేమిరెడ్డి సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు



## బిజెపి నుండి టిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

**మంత్రి కేటీఆర్ సమక్షంలో టిఆర్ఎస్ లో చేరిన చల్మెడ సర్పంచ్**

**మంత్రి జగదీశ్ రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ లో చేరిన బిజెపి నాయకులు**

మునుగోడు.వార్త మిర్రర్ :మునుగోడు మండలంలోని బిజెపి కాంగ్రెస్ పార్టీలతో పాటు పలువురు రాష్ట్ర పురపాలక ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జిల్లా మంత్రి జగదిశ్వర్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు .శుక్రవారం మండలంలోని చల్మడ గ్రామ సర్పంచ్ కర్నాటి మహేశ్వరీ ఊశయ్య టిఆర్ఎస్ పార్టీ గ్రామ ఇంఛార్జి పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వెమిరెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పురపాలక ఐటి శాఖ మాత్యులు కల్వకుంట్ల తారకరామారావు సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరగా మంత్రి గుంత గుంతకండ్ల జగదీష్ రెడ్డి సమక్షంలో తెరాస పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీకి చెందిన పలువురు నాయకులు టిఆర్ఎస్ లో చేరగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.టిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో మునుగోడు బిజెపి వార్డు సభ్యుడు ఎర్రబెల్లి శంకర్ రెడ్డి దొమ్మాటి సైదమ్మ నరేష్ బోలుగూరి రమేష్ గిట్టగోని నరేష్ దాసరి గణేష్ బొబ్బలి అంజి పానుగుల నవీన్ తదితరులు ఉన్నారు.

# మంచినీటి సమస్య పరిష్కరించాలని గ్రామ కార్యదర్శి నిలదీసిన గ్రామ ప్రజలు



సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ నిఘా ప్రతినిధి : మునుగోడు ఉప ఎన్నికల్లో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు సమస్త నారాయణపురం గ్రామంలో తిరుగుతూ ప్రజాసమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇస్తున్న గ్రామంలో మాత్రం సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడ అన్న చందంగా తయారయ్యాయి. గ్రామంలోని 12వ వార్డు లో గత నాలుగు రోజుల నుండి నీరు రాక కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని ప్రచారానికి వచ్చిన మంత్రులు, ఎమ్మెల్యేలకు విన్నవించిన ఎలాంటి ఫలితం లేకపోవడంతో వీరికా ఓటు వేసే దని మహిళలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు వచ్చిన సమస్య పరిష్కారం కాకపోవడంతో గ్రామ ప్రజలు పంచాయతీ కార్యదర్శి ని సమస్యలు పరిష్కరించాలని నిలదీశారు. ప్రజాసమస్యలు పరిష్కరించాల్సిన గ్రామ సర్పంచ్ అదేమీ పట్టనట్లు ప్రచారంలో ఉన్నానంటూ తప్పించుకు తిరగడం గమనార్హం. ఇప్పటికైనా గ్రామ సర్పంచ్ స్పందించి వెంటనే సమస్య పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతిని కలిసిన బీఆర్ఎస్ నేతలు

రేగొండ :వార్త మిర్రర్ : విదేశీ పర్యటనను దిగ్విజయంగా పూర్తి చేసుకొని వచ్చిన సందర్భంగా వరంగల్ రూరల్ జిల్లా జడ్పీచెర్ పర్సన్ %డ% బీఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన బీఆర్ఎస్ రేగొండ, గణపురం మండల నాయకులు ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు అంకం రాజేందర్, దమ్మన్నపేట గ్రామ సర్పంచ్ నడిపల్లి శ్రీనివాస్ రావు, రేగొండ పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గణపురం మండల పార్టీ అధ్యక్షులు పోలుసాని లక్ష్మి నరసింహరావు,రేగొండ గండ్ర యువసేన అధ్యక్షులు గంజి రజినీకాంత్,గండ్ర సోషల్ మీడియా రేగొండ మండల ఇంచార్జి దాట్ల రాజేందర్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ఎన్నికలలో పాల్వాయి స్రవంతిని గెలిపిద్దాం

**కొత్త కూర్మ శివ కుమార్**



చౌటుప్పల్ వార్త మిర్రర్: కెసిఆర్ ప్రభుత్వ విధానాలు ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని కాంగ్రెస్ పార్టీ నేత తుర్కయాంజల్ కౌన్సిలర్ కొత్త కూర్మ శివకుమార్ అన్నారు సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 10 వార్డులో డీసీసీ నాయకులు పల్పం సత్యం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో కొత్తకూర్మ శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యుల నడ్డి విరుస్తున్నాయని,నరేంద్ర మోడీ సంత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు, నల్ల ధనం తెచ్చి ఒక్కొక్కరి ఖాతాలో 15 లక్షలు వేస్తానని ఇచ్చిన హామీలు ఇప్పటికి ఎనిమిదేండ్లు గడుస్తున్నా నెరవేరలేదన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి, చివరికి చిన్న పిల్లలు తాగే పాలపై కూడా జీఎస్టీ విధించారని, మోడీ పాలన వల్ల పేద ప్రజలకు ప్రయోజనం ఏమి లేదని,కేవలం అదాని, అంబానీలు మాత్రమే బాగుపడ్డారని విమర్శించారు. మునుగోడులో గోవర్ధన్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని,ఆయన చేసిన అభివృద్ధిని కొనసాగించేందుకు పాల్వాయి స్రవంతిని గెలిపించాలని బాబా సాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారా వచ్చిన ఓటును అమ్ముకోకుకుండా నిజాయితీ గల కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి గెలిపిద్దామన్నారు. తెరాస, బీజేపీ రెండు పార్టీలు ఒకటే కావున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతిని మునుగోడు ఉప ఎన్నికల్లో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీసీ సెల్ చైర్మెన్ ఎ, కామేష్, సీనియర్ నాయకులు ఎం. జంగయ్య, చింతల మహేందర్,పల్పం శ్రీను,బొంగు రమేష్, బొంగు లింగమని, శ్రీలత, మలిగే పద్మ, గంట వర్నిత, లక్ష్మి, ఎం.డి.సమీర్, సోహైల్ పాల్గొన్నారు.



## రాజగోపాల్ రెడ్డికి పరాభవం

## తప్పదు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 21 : మునుగొడులో బీజేపీ కి పరాభవం తప్పదని మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. కాంట్రాక్టుల కోసం ఆ పార్టీలో చేరి పోటీ చేస్తున్న రాజగోపాల్ రెడ్డికి గుణపాఠం చెప్పేందుకు ఇక్కడి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. నాంపల్లి మండలంలోని రేవల్లి గ్రామపంచాయతీ లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు కోరుతూ శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ మునుగోడు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని రూ”వేల కోట్లా కాంట్రాక్టుల కోసం ఢిల్లీలో తాకట్టు పెట్టిన బీజేపీ అభ్యర్థి కి బుద్దిచెప్పాలని పిలుపునిచ్చారు.

# ఓటునీ అమ్ముకుంటే శవంతో సమానం: జై భారత్







చౌటుప్పల్ వార్త మిర్రర్: నోట్లకు మద్యానికి అయిదు సంవత్సరాల భవిషత్తు అమ్మిన మనిషి బ్రతికున్న శవంతో సమానం.మునుగోడు నియోజక వర్గంలో నీ చౌటుప్పల్ మండలము లో డబ్బులు తీసుకోవద్దని పోస్టర్స్ ఆవిష్కరణ చేయటం జరిగింది. జై భారత్ సంస్థ ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమము ముఖ్య ఉద్దేశం ప్రజలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని. ధన స్వమ్యాన్ని బద్దలు కొట్టి ప్రజా స్వామ్యాన్ని నిలబెట్టాలని. నీతి, అర్హత, నిబద్ధత, సమర్ధత వివెచించి. ఓటు వేద్దాం ఓటు అమ్ముకొడానికి సిగ్గు లేదా ఈ గోడ పత్రికలు శుక్రవారం చౌటుప్పల్ మండలములో ఆవిష్కరణ చేయటం జరిగింది. ప్రజలు డబ్బులకు, మద్యానికి బానిసలు అయ్యి సరైనటువంటి నాయకున్ని ఎన్నుకొక ప్రజాస్వామ్యాన్ని ఇంకా కింద స్థాయికి తీసుకెళ్లే విధంగ వెళుతున్నారు అని జై భారత్ ఎస్ సి పోరాట వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్ వెల్లడించారు. ఈ సందర్భంగా జై భారత్ ఎస్ సి పోరాట వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ ఓటును అమ్ముకోవద్దు సంక్షేమం, సామరస్యం, సామాజిక న్యాయం, సమర్ధత వివేచించి ఓటు వేయాలని దేశాన్ని మర్చుకుందామని పిలుపునిచ్చారు . ఈ ధన స్వామ్య ఎన్నికల వ్యవస్థను ప్రజా స్వామ్య వ్యవస్థగా మార్చేందుకు జై భారత్ అధ్వర్యంలో 11 రాష్ట్రాల్లో 6 భాషల్లో ఓటర్లను చైతన్యం చేసే కార్యక్రమం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో జై భారత్ నాయకులు సుధీర్, రాజు, సుధాకర్, అర్జున్, బోయ గణేశ్, కొయ్యల గూడం స్వామి, శ్రీను, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

# మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

## రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లు ఆవిష్కరణ
## పల్లా దేవేందర్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి పిలుపు



దేవరకొండ అక్టోబర్ 21 వార్త మిర్రర్ : మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఈనెల 28వ తేదీన జరుగుతున్న తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర మూడో మహాసభలకు ఆసుపత్రి కార్మికులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 28 తేదీన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్.ఎం. కన్వెన్షన్ హాల్ జరిగే తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర మూడో మహాసభలను విజయవంతం కాంక్షిస్తూ నేడు దేవరకొండ ఆస్పత్రిలో వాల్ పోస్టర్స్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్ ,సూపర్వైజర్ కార్మికులు దశాబ్దాల తరబడి అరకోర వేతనాలకు పని చేస్తున్న నేటికీ క్రమబద్ధీకరణకు నోచుకోవడం లేదని ఆరోపించారు. కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న జీవో నెంబర్ 21 అమలు కాకపోవడం చేత కార్మికులు పెద్ద ఎత్తున ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రెగ్యులర్ ఉద్యోగులకు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు అమలు చేసిన పిఆర్సి జీవో నెంబర్ 60 ని ప్రస్తుతం థర్డ్ పార్టీ ఏజెన్సీల కింద ఉన్న శానిటేషన్ ,సెక్యూరిటీ గార్డ్, పేషెంట్ కేర్ కార్మికులకు కూడా వర్తింప చేసిందని దీనితో ప్రభుత్వం కార్మికుల వేతనాలను 15,600 రూపాయలకు పెంచిన క్షేత్రస్థాయిలో కార్మికులకు నేటికీ అందటము లేదని అన్నారు. రోజురోజుకు నిత్యవసర సరుకులు ధరలు పెరుగుతుంటే కార్మికుల వేతనాలు పెరగకపోవడం విచారకరమని అన్నారు. వెంటనే కొత్త వేతనాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాధికారులను కోరారు. దేవరకొండ ఆస్పత్రిలో వంద పడకలు ఉన్నప్పటికీ కేవలం 70 పడకలకే శానిటేషన్ టెండర్ వేయడం వల్ల కార్మికుల ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని , వంద పడకలకు టెండర్ మార్చి కార్మికులకు ఉపాధి కల్పించాలని దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబ్నగర్లో జరిగే మహాసభలో కార్మికుల సమస్యలపై భవిష్యత్తు ఉద్యమ కార్యచరణను రూపొందించడం జరుగుతుందని కావున కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొని రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ అధ్యక్షులు నునే వెంకటేశ్వర్లు, నీల వెంకటయ్య,అలమోని మల్లయ్య, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్షులు జే ఆంజనేయులు, కార్యదర్శి రామేశ్వరమ్మ, చందు, లచ్చిరామ్, భద్రమ్మ ,తారమ్మ, ప్రణయ్, పద్మ ,అరుణ, శాంతి, రాణి ,సునీత, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించిన నేతలు

పరకాల : వార్త మిర్రర్ : శాంతి భద్రతల సంరక్షణకోసం విధినిర్వహణలో తమ ప్రాణాలను కోల్పోయిన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో బీఆర్ఎస్ పరకాల పట్టణ అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్. మడికొండ శీను మాట్లాడుతూ. దేశంలో భద్రతకు కై ప్రజల కోసం విధి నిర్వహణలో అనేక ఆటు పోట్లను ఎదుర్కొంటూ, సత్యాన్ని, ధర్మాన్ని, నాయాన్ని, కాపాడే బాధ్యతగా. నిదర్శనంగా చెప్పవచ్చు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసులు మాత్రం మేల్కొని శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తూ ఉంటారు. ఎండ, వాన, చలి, పగలు, రాత్రి, అనే తేడా లేకుండా ప్రజల కోసం జీవిస్తూ, ప్రజల ప్రాణాల భద్రత కోసం పోలీసులు చేస్తున్న త్యాగాలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. అందుకే ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న ,,పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం,, జరుపుకుంటాం. పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది. ఇతర ఉద్యోగులకు గంటలకు మాత్రమే పరిమితం ఉంటుంది. కానీ పోలీసులకు. ఇరవై నాలుగు గంటలు ఉండేది ఒక పోలీసు ఉద్యోగమే. పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం ప్రతి ఒక్కరూ ఏ ఆపదకైనా ముందుగా ఆశ్రయించేది పోలీసులనే ప్రభుత్వం అంటే ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసే అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుంటారు. సంపన్నుడు నుండి మొదలుకొని సామాన్యుడు వరకు ప్రతి ఒక్కరూ ప్రతి అవసరానికి సహాయం కోరేది పోలీసులనే దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవాన్లు అయితే అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి భద్రతకు భరోసా ఇచ్చేది పోలీసులు సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు శాంతిభద్రతలను అదుపులో పెట్టడం నేరగాళ్లలో నియంత్రించడం పోలీసుల కర్తవ్యం అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాల సైతం అర్పిస్తున్నారు. డ్యూటీ కి వచ్చి మొదలు తిరిగి ఇంటికి వెళ్లేంత వరకు విరామం లేకుండా పనిచేసేది పోలీసులే అన్ని సమస్యల మధ్య సమాజానికి ఇంత సేవ చేస్తున్న పోలీసులను గౌరవించడం మనందరి బాధ్యత. ముఖ్యంగా ప్రజలు, యువత, విద్యార్థులు,



కార్యక్రమంలో పాల్గొని పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నప్పుడే వారికి నిజమైన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ బొచ్చు వినయ్ , ఏఎంసి చైర్మెన్ బండి సారంగపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, బీఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులు పావుశెట్టి వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ మాదారం చైర్మన్ నల్లెల లింగమూర్తి, పిఎసిఎస్ పరకాల వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, ఏఎంసి వక్ఫ్ బోర్డు ఎండి.జలాలొద్దిన్, కౌన్సిలర్లు బండి రాణి సదానందం గౌడ్, ఏకు రాజు, పిఎసిఎస్, ఏఎంసి డైరెక్టర్లు పంచగిరి శ్రీనివాస్, చెరిపెల్లి సునీత శంకర్, నక్క చిరంజీవి, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు మేర్గు శ్రీశైలం గౌడ్,దుంపేటి నాగరాజు, మైనార్టీ సెల్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి.బియాబాని, ఆల్తాఫ్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి, కోశాధికారి బొచ్చు జెపి, రాజా రమేష్, వివిధ వార్డ్ అధ్యక్షులు ఎరుకొండ అవినాష్, బొట్ల నరేష్,సోషల్ మీడియా బండి రమేష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల బాధ్యులు బొచ్చు వెంకటేష్, ఈశ్వర్, అజిమియ, పసుల తిరుపతి, బొచ్చు సుగునాకర్, గోవిందు కుమార్, లక్కం కుమార్, తూముల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన పసునూటి పూజ

రేగొండ: వార్త మిర్రర్ : రేగొండ మండలంలోని బాగిర్తిపేట ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పసునూటి పూజ అండర్ – 18 షాట్ పుట్ విభాగంలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు బాగిర్తిపేట ఉన్నత పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు సూదం సాంబమూర్తి తెలియజేశారు. భూపాలపల్లి లో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి షాట్ పుట్ విభాగంలో రాష్ట్ర స్థాయికి ఎంపికైందని ఈ నెల 22,23 తేదీలలో హనుమకొండ లోని జేఎన్ఎస్ స్టేడియంలో జరగబోయే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థినిలకు చదువుతోపాటు క్రీడలు కూడా చాలా అవసరమని తన ఆశాభావాన్ని వెలిబుచ్చాడు.ఈ అభినందన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇంద్రసేనారెడ్డి,వేల్పుల రాజు,ఓణపాకల రాజయ్య,అంకం శ్రీనివాస్,సుధమల్ల మురళి,అనురాధ, గుండా రమేష్,చెన్నా సరిత,రఘు అటెండర్ పాల్గొని విద్యార్థినిని అభినందించి రాష్ట్రస్థాయిలో కూడా విజయం సాధించి పాఠశాలకు గ్రామానికి పేరు తీసుకురావాలని వారి ఆకాంక్షను తెలియజేశారు.





# బాల కార్మిక నిర్మూలనపై అవగాహన సదస్సు, ర్యాలీ



రేగొండ : వార్త మిర్రర్ : గ్రామాలలో బాల కార్మికులను నిర్మూలించడం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి అని అక్కల రమేష్ అన్నారు, మండలంలోని తిరుమలగిరి, రంగయ్యపల్లి గ్రామాలలో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోడం, సురేష్ అధ్యక్షతన పాఠశాల విద్యార్థి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి యు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ అక్కల రమేష్ పాల్గొని మాట్లాడుతూ బాల కార్మికులు లేకుండా చూడడం కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలి బాల కార్మికులు ఎవరైనా పత్తి పంటలో 14 సంవత్సరాల లోపు పిల్లలు తల్లిదండ్రుల సంరక్షణలో తేలికపాటి పనులు చేయాలి తప్ప 14 నుంచి 18 సంవత్సరాల లోపు ఉన్నటువంటి పిల్లలు ప్రమాదకరమైనటువంటి పనులైన యంత్రాల, దగ్గర పిచికారిలో కరెంటు మోటార్ల దగ్గర బరువైనటువంటి పనులలో చేయకూడదని అన్నారు, గ్రామాలలో వ్యవసాయ చేస్తున్నటువంటిరైతులకు సామాజిక అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు, అదేవిధంగా పర్యావరణం పరిరక్షించుకోవడం కొరకు ప్రతి ఒక్కరు మనకున్నటువంటి వ్యవసాయ క్షేత్రాలలో అదనపు ఆదాయంకు సమకూర్చుకోవడం కొరకు పండ్ల తోటలను సాగు చేయడమే కాకుండా వరదనీటికి భూసారం కొట్టుకపోకుండా ఉండాలంటే చుట్టూరంగా మొక్కలను నాటుకోవాలని తల్లిదండ్రులకు విద్యార్థులు వివరించి చెప్పాలని అన్నారు. అనంతరం పాఠశాల నుండి గ్రామ వీధుల నుండి ర్యాలీ చేసి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసాచారి, దేవేందర్ రెడ్డి, మమత, రమాదేవి, రవీందర్ రెడ్డి, గీతారాణి రఘుపతి, మారి స్వచ్ఛంద సేవ సంస్థ ప్రాజెక్టు క్షేత్ర సదుపాయకర్తలు సాదు తిరుపతి,లాంచని రమాదేవి, తోటకూరి సుజాత, గజ్జెల దీప,పల్నాటి రాంబాబు గ్రామ రైతులు లాంచని దేవేందర్ వంగ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల దినోత్సవ వారోత్సవాలు ప్రారంభం

## విధినిర్వహణలో అమరులైన పోలీసులకు ఘనమైన నివాళి

దేవరకొండ అక్టోబర్ 21 వార్త మిర్రర్ : దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనము నందు శుక్రవారం నాడు పోలీస్ అమరవీరుల దినోత్సవ వారోత్సవాలను ఘనంగా ఎస్సై బాలకృష్ణ, అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్విటి సభ్యులతో కలిసి ఘనంగా ప్రారంభించారు... అనంతరం పోలీస్ అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళులర్పిస్తూ అర్పిస్తూ జోహార్లు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ పోలీసుల సేవలు వారి త్యాగాలు మరువలేనివని వారు లేని సమాజం చూడలేమని వారు ఒక్క రోజు లేకున్నా వ్యవస్థ అతలాకుతలం అవుతుందని వారు ప్రజల రక్షణ కోసం 24 గంటలు డ్యూటీ చేస్తూనే ఉంటారని ఆయన తెలిపారు. ముఖ్యంగా కరోనా కాలంలో వారు చేసిన సేవలు అమోఘమని, ఎంతోమంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధి నిర్వహణలో భాగ్యస్వాములై ప్రాణాలు కోల్పోయారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. పోలీస్ అమరవీరుల దినోత్సవం అక్టోబర్ 21వ తేదీన పోలీసులను స్మరించుకోవడం అనేది తప్పనిసరి అని అన్నారు , అనంతరం అమరులైన పోలీసు వారికి మౌనం పాటించి జోహార్లు అర్పించారు..ఈ కార్యక్రమంలో ఎస్సై సతీష్, ఎస్సై వెంకటయ్య, హెడ్ కానిస్టేబుల్ జంపుల, ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి





కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, భాస్కర్ రెడ్డి, తాళ్ల సురేష్, జయరాం, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ రాజ్ కుమార్ రెడ్డి, టిడిపి పార్లమెంటరీ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వసుకుల కృష్ణయ్య ,లక్ష్మణ్, డాన్స్ మాస్టర్ క్రాంతి, ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి భాస్కర్, మహేందర్, సలీం, డాన్స్ మాస్టర్ జగన్, ఆర్య, సాయి, నరేష్ మన్ దీఫ్ ,రాము, భాస్కర్ ,సత్యం , దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు....



## పరిసరాల పరిశుభ్రతతో రోగాల నివారణ

### నూతన పోకడలతో అధిక ఉత్పత్తులు.. కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ విద్యార్థులు

నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ 21/10 : తెలకపల్లి పరిసరాల పరిశుభ్రత రోగాల నివారణ సాధ్యమని కృషి విజ్ఞాన కేంద్రం పాలెం వ్యవసాయ విశ్వవిద్యాలయం కళాశాల రావేప్ విద్యార్థులు అన్నారు శుక్రవారం మండల పరిధిలోని కార్వంగ గ్రామంలో స్వచ్ఛత అభియాన్ లో భాగంగా పరిసరాల పరిశుభ్రత నిర్వహించారు అదేవిధంగా వ్యవసాయ నూతన యాప్ లను డౌన్లోడ్ చేసి దాని ద్వారా నూతన వ్యవసాయ విధానాల ద్వారా అధిక ఉత్పత్తులు ఎలా సాధించవచ్చని రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు రావెప్ విద్యార్థులు కీర్తి జ్యోతి భవాని ఆకాంక్ష మాధవి అపూర్ణ రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## డిస్కస్ త్రో లో గోల్డ్ మెడల్ సాధించిన జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులు

గుండ్లపల్లి (డిండి) అక్టోబర్ 21 వార్త మిర్రర్ : ములుగు జిల్లా ఏటూరు నాగారం లో ఐ టి డి ఏ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడోత్సవాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెరుకుపల్లి విద్యార్థులు డిస్కస్ త్రో విభాగంలో లో కె . రాఘవ గోల్డ్ మెడల్, అరుణ్ కాంస్య పతకాలు సాధించడం జరిగింది వీరిని మండల విద్యాధికారి సామ్య నాయక్, పాఠశాల ప్రాధానోపాధ్యాయులు రాంరెడ్డి, పి ఇ టి లెనిన్ బాబు, తిరుపతయ్య, జయరాజు, సృజన, రమాదేవి, వేణు, ప్రభావతి, ధనమ్మ, లాల్ సింగ్, అడపాల రాంరెడ్డి అభినందించారు



## గర్ల్స్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్ మాదాపూర్ జెడ్పిహెచ్ఎస్

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 21 : మాదాపూర్ పాఠశాల లో గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్ ను ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమానికి జెడ్పిటిసి దారిశెట్టి లావణ్య రాజేష్, పిల్లను ఉద్దేశించి అమ్మాయిలందరూ ధైర్యసహసాలతో ఐక్యతతో సమస్యలను స్వతహాగా సాధించడంలో ముందుండి విద్యలో ఉద్యోగాల్లో ఉన్నత స్థానాల్లో ఉండాలని కోరినారు మరియు గర్ల్స్ చైల్డ్ టీచర్ గా జై సురేఖ,మాట్లాడుతూ అమ్మాయిలు విద్యాబుద్ధులు తోపాటు ఆత్మవిశ్వాసంతో ఇతరులకు సహాయం చేస్తూ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్ ద్వారా ముందంజలో ఉండాలని కోరినారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ అమ్మాయిలు సమస్యలనుండి అధిగమించి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని విద్యార్థులను కోరారు.బిఈడి శిక్షణార్థులు కూడా పాల్గొన్నారు





## స్వచ్ఛ సర్వేక్షన్ భాగంగా స్వచ్ఛత కే దో రంగ్ హరాగీల సూఖానీల

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 21 : కోరుట్ల పట్టణం లో కేరళ హై స్కూల్ విద్యార్థులకు తడి పొడి చెత్త వేరు చేయుటపై అవగాహన కల్పించడం జరిగింది. మరియు 10 వార్డ్, 15వ వార్డు ప్రజలకు కూడా తడి పొడి చెత్త వేరు చేయుటపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ గడ్డమీది పవన్,15వ వార్డ్ కౌన్సిలర్ ఆడెపు కమల, సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్ హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ సి ఓ శివకుమార్ మరియు మున్సిపల్ సిబ్బంది,కేరళ హై స్కూల్ కరస్పాండెంట్ ఎండి భారీ,ఉపాధ్యాయులు స్కూల్ విద్యార్థులు,పాల్గొనడం జరిగింది

## బీసీ గణనపై తేల్చకుండా తెలంగాణకు రావద్దు రాహుల్ కు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ హెచ్చరిక



మొగుళ్లపల్లి : వార్త మిర్రర్ : భారత్ జోడోయాత్ర పేరుతో తెలంగాణకు వస్తున్న కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ బీసీ కులగణనపై స్పష్టత ఇచ్చిన తర్వాతే ఇక్కడ అడుగు పెట్టాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఇప్పటివరకు బీసీ లెక్కల మీద లేఖ రాయకుండా.. కనీసం పార్లమెంటు బయటా..లోపల మాట్లాడని ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. బిజెపి, కాంగ్రెస్ బీసీ జనగణనపై నాటకాలాడుతున్నాయని విమర్శించారు. తెలంగాణలో రాహుల్ గాంధీ జోడోయాత్రను ప్రతి కిలోమీటర్ కు అడ్డుకుంటామని హెచ్చరించారు. 48 గంటల్లో సమాధానం చెప్పాలని..లేని పక్షంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ రథసారథి జాజుల శ్రీనన్న నేతృత్వంలో కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.



## ప్రతి వ్యక్తి తమకు ఇన్సూరెన్స్ చేసుకోవడం చాలా ముఖ్యం

హుజూర్ నగర్, అక్టోబర్ 21 వార్త మిర్రర్ ప్రతినిధి : ప్రమాదం ఎప్పుడూ చెప్పిరాదు.ముందు జాగ్రత్తగా పాలసీ చేసుకొని ఉంటే ఏదైనా ఇబ్బంది జరిగినప్పుడు ఆ కుటుంబానికి ఇన్సూరెన్స్ తో భరోసా ఇచ్చిన వారు అవుతారు. శుక్రవారం హుజూర్ నగర్ గాంధీపార్క్ సెంటర్ లో ఏపీ జి వి బి బ్యాంకు లో జిపిఏ1000 పాలసీ కలిగిఉన్న ఖాతాదారు ఇస్లావత్ కమిలి ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది.నామినీగా ఉన్న భర్త సీతారాములు కి 20.00000 అక్షరాలా ఇరవై లక్షల రూపాయల ఇన్సూరెన్స్ అమౌంట్ చెక్ న ఏపీ జివిబి ఖమ్మం రీజినల్ మేనేజర్ విజయభాస్కర్ గౌడ్ చేతులమీదుగా నామినీకి అందించడం జరిగింది ఖాతాదారులు ఖచ్చితంగా ఇన్సూరెన్స్ చేసుకుని ఉండటం ముఖ్యమని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయభాస్కర్ గౌడ్ ఆర్ ఎం ఖమ్మం ఆరో రమేష్ బాబు డి ఓ పి ఐ సి రూప, సుష్మిత , సూర్యప్రకాశ్, లక్ష్మణ్, తోట నరేంద్ర నాయుడు, శ్రీదేవి మగ్దుంనగర్ బ్యాంకు మిత్ర మరియు బ్రాంచ్ ఖాతాదారులు పాల్గొన్నారు.



## పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

హుజూర్ నగర్ అక్టోబర్ 21 వార్త మిర్రర్ ప్రతినిధి : ఇటీవల అకాల వర్షంతో నేలకు ఒరిగిన పంట పొలాలు పరిశీలించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ సిపిఎం పార్టీ అనుబంధ రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారులకు ఇచ్చిన దరఖాస్తు పరిశీలించి శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలోని పంట పొలాలను వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పరిశీలించారు. నష్టపోయిన రైతులు వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గి బ్రహ్మం రైతులు ఉన్నారు



## పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్న సుజిత్ రావు

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 21 : హైదరాబాద్ గాంధీ భవన్ లో భారత్ జూడో యాత్ర పబ్లిసిటీ కమిటీ సమీక్ష సమావేశం లో.రాహుల్ గాంధీ 23 రోజున తెలంగాణ కు రానున్న సందర్భంగా వాల్ పోస్టర్లు ను విడుదల చేసిన రాష్ట్ర భారత్ జోడో యాత్ర పబ్లిసిటీ కమిటీ చైర్మన్ దామోదర్ రాజనర్సింహ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్, కుమార్ గౌడ్ ఏఐసీసీ కార్యదర్శి %డ% తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నదీమ్ జవేద్ ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగెట్ కల్వకుంట్ల సుజిత్ రావు పాల్గొన్నడం జరిగింది .ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంటు ఇంచార్జ్ గాలి అనిల్ కుమార్, బిర్లా ఐలయ్య ,రాయల నాగేశ్వరరావు మరియు భారత్ జోడో యాత్ర పబ్లిసిటీ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు



## మల్లమ్మ మృతి బాధాకరం : దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

నాంపల్లి అక్టోబర్ 21 వార్త మిర్రర్ : నాంపల్లి మండలం వడేపల్లి గ్రామానికి చెందిన వట్టికోటి మల్లమ్మ మృతి బాధాకరం అని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం నాంపల్లి మండలం వడేపల్లి గ్రామంలో ఆమె మృతి దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఆయన పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పకృతి వనం సందర్శించిన పురపాలక కమిషనర్

దేవరకొండ అక్టోబర్ 21 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్ లో ఏర్పాటు చేసిన పట్టణ ప్రకృతి వనాన్ని దేవరకొండ పురపాలక కమిషనర్ వెంకటయ్య శు క్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ ప్రకృతి వనంలో అన్ని రకాల మొక్కలు చక్కగా పెరగడానికి మునిసిపల్ శాఖ నుండి చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇటీవల ఇంటింటికి ఆరు మొక్కలను పంపిణీ చేయడం జరిగిందని, వాటిని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించుకోవాలని ఆయన తెలిపారు.

# తెలంగాణలో జరిగే ఎస్ఎఫ్ఐ 17వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి



దేవరకొండ అక్టోబర్ 21 వార్త మిర్రర్ :: భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 17వ అఖిల భారత మహాసభలు డిసెంబర్ 13 నుండి 16 వరకు తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ, ఠాగూర్ ఆడిటోరియంలో జరుగనున్నదని ఈ సందర్భంగా జాతీయ మహాసభల కరపత్రాలు ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికల) దేవరకొండలో ఆవిష్కరణ చేయడం.జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్,బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ.. ఎస్ ఎఫ్ ఐ దేశ నలుమూలల నుండి 1000 మంది ప్రతినిధులు ఈ మహాసభకు హాజరు కానున్నట్లు తెలిపారు.దేశ ప్రభుత్వ విద్యారంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తీర్మానాలు చేసి భవిష్యత్తులో ఆయా సమస్యల పరిష్కారానికి ఉద్యమించనున్నట్లు తెలిపారు.ఈ దేశంలో నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ పెద్ద ప్రజా ఉద్యమం సాగుతున్న తరుణంలో,అనేక విద్యారంగ,సంక్షేమ హాస్టళ్ల సమస్యలపై విద్యార్థులే స్వచ్ఛందంగా పోరాటాలు నిర్వహిస్తున్న తెలంగాణలో జరిగే ఈ మహాసభలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకోనున్నాయన్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో తెలంగాణ గడ్డపై అనేక మంది విద్యార్థులు వీరోచిత పోరాటాలు నిర్వహించి అశు వులు బాసారని అన్నారు.స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని,ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలని,సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, చదువుకునే ప్రతీ విద్యార్థికి ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలనీ,ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడానీ అనేక సమరశీల పోరాటాలు నిర్వహించామన్నారు.అనేక అంశాలపై అవగాహన సదస్సు లు నిర్వహించి విద్యార్థులను చైతన్యము చేశామన్నారు.విద్యార్థులను మహాసభలు జయప్రదం చేయాలని కోరారు.ఈ మహాసభలు అందరికి విద్యా,అందరికీ ఉపాధి అనే నినాదం తీసుకుందని వారు అన్నారు. ఎస్ ఎఫ్ ఐ నాయకులు: బాబూలాల్,దున్న రవి, పెరిక చింటు,రాధికా, కావ్య, కవిత, షామాల, మోనిక, రేణుక,కళ్యాణి, రోజా పాల్గొన్నారు.

# బీసీ యువజన సంఘం అధ్యక్షుడు చింతపల్లి సతీష్‌గౌడ్‌ను తొలగించిన రాష్ట్ర అధికార ప్రతినిధి వేపాకుల ఆంజనేయులు యాదవ్



దేవరకొండ అక్టోబర్ 21 వార్త మిర్రర్ : దేవరకొండ బి.సి. యువజన సంఘం నిర్మాణం, బాధ్యతల నుండి చింతపల్లి సతీష్ గౌడు తొలగిస్తున్నట్లు బి.సి.యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల ఆంజనేయులు యాదవ్ తెలిపారు.స్థానికంగా దేవరకొండలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చింతపల్లి సతీష్ గౌడ్ బి.సి., సంఘాన్ని తన వ్యక్తిగత స్వార్థంతో సంఘాన్ని విచ్ఛన్నం చేసే కుట్ర చేశాడని తెలిపారు. సంఘ వ్యతిరేఖ కార్యకలాపాలు నిర్వహిస్తూ సంఘం నిర్మాణాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేసాడని ఈ కారణంగా ఆయనను తొలగిస్తున్నట్లు తెలిపారు.నేటి నుండి బి.సి. సంఘంతో చింతపల్లి సతీష్ గౌడకు ఎటువంటి సంబంధం లేదని అన్ని వర్గాల ప్రజలు, విద్యాసంస్థలు, వాణిజ్య సంస్థలు చింతపల్లి సతీష్ గౌడ్కు బి.సి. సంఘం పేరుతో వస్తే సహకరించవద్దని తెలిపారు. కార్యక్రమంలో బి.సి. సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సరికొండ జనార్ధన్ రాజు, బి.సి. సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యదర్శి చొల్లేటి భాస్కరాచారి, ఉపాధ్యక్షులు-నేతాళ్ళ వెంకటేష్, యన్.యన్. చారి., బి.సి. విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి- కుంభం నరేష్, అనిల్, భాను తదితరులు ఉన్నారు.

# మారుమూల గ్రామాలు అంటే చిన్న చూపు

### రోడ్డు సౌకర్యం లేని గ్రామాలు ఎన్నో

### మండల కేంద్రానికి వెళ్లే దారులు యమలోకానికి వెళ్లే దారులను తలపిస్తున్నాయి




టేకుమట్ల : వార్త మిర్రర్ : టేకుమట్ల మండల కేంద్రంలో మారుమూల గ్రామాలకు రోడ్డు వెంటనే మంజూరు చేయాలని కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తూ కుందనపల్లి గ్రామం నుండి రాఘవరెడ్డిపేట గ్రామ చౌరస్తా వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రను జెండా ఊపి ప్రారంభించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ పాదయాత్రకు సంఘీభావం తెలుపడానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ. ఎంతోమంది ఉద్యమకారుల ప్రాణ త్యాగాలతో తెచ్చుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఇంకా మారుముల గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి,రెండు పర్యాయాలు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం,భూపాలపల్లి నియోజకవర్గంలో కూడా గత ఐదు సంవత్సరాలు అధికార పార్టీ ఎమ్మెల్యేగా టిఆర్ఎస్ లో ఉండి,2018 ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలిచి అధికార టీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిన గండ్ర వెంకటరమణారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం వెళ్లానని మాటలు చెబుతున్నారు. టేకుమట్ల మండలానికి సంబంధించి మారుమూల గ్రామలకు ఉన్న రోడ్డు సౌకర్యాన్ని చూస్తే తెలుస్తుంది. భూపాలపల్లి జిల్లాకు సంబంధించి ఎమ్మెల్యేగా ఉండి జెడ్పిచైర్మన్, ఒక ఎమ్మెల్సీ ఏం అభివృద్ధి చేశారు, ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉన్నది.ఇంకా ఎన్ని రోజులు మీరు అభివృద్ధి పేరు చెప్పి ప్రజల నుండి తప్పించుకొని తిరగలేరు,రానున్న రోజుల్లో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నియోజకవర్గ ప్రజలు మీ భరతం పట్టడం ఖాయం మీకు రాజకీయ సమాధి కట్టడం ఖాయం మీరు తక్షణమే కుందనపల్లి, ఎంపేడు గ్రామాల నుండి రాఘవరెడ్డి పేట వరకు సుబ్బకపల్లి నుండి టేకుమట్ల వరకు మండలంలోని అతిపెద్ద గ్రామమైన వెంకట్రావుపల్లి (బి) నుండి వెలిశాల వరకు తక్షణమే ప్రజల సౌకర్యార్థం రోడ్లు మంచిగా చేయించాలని డిమాండ్ చేస్తున్నాం,కాంగ్రెస్ నాయకులపై పోలీసుల వేధింపులు ఎక్కువైతా ఉన్నాయి,చట్టానికి ఎవరు అతిథులు కాదని పోలీసులు మరువకూడదు,చట్టాలు ఎవరికి చుట్టాలు కాదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉందని మీరు వారికి వత్తాసు పలకడం కొంతమంది పోలీసు అధికారులకు మంచి పద్ధతి కాదు,రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తుంచుకుంటే మంచిదని ఈ సందర్భంగా కొంతమంది అధికారులను ఉద్దేశించి మాట్లాడారు.లేనిపక్షంలో మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారులిఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి వైనాల రవీందర్,బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బండి సుదర్శన్ గౌడ్,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం,మాజీ సర్పంచ్ లు పెరమండ్ల లింగయ్య,మోతే రాజమౌళి,మాజీ ఎంపీటీసీ తోడేటి కుమార్, మాజీ ప్రజాప్రతినిధులు మండల కాంగ్రెస్ నాయకులు బొంపల్లి రవీందర్,కనుమరుగుల సదయ్య, అనవేని మొగిలి,అల్లం ఓదెలు,గోనే శీను,పంజాల రవి,ద్యగర మల్లేష్ భువనగిరి తిరుపతి పురుషోత్తం శంకర్,గజ్జి రమేష్,యువజన కాంగ్రెస్ మండలం నాయకులు,వైనాలా యశ్వంత్, పెరుమండ్ల క్రాంతి పండగ రమణ, జంగా మధుకర్ నరేందర్, విఘ్నేష్ వెంకటేష్, నరేష్ మండల, గ్రామాల, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సాధన కోసం కదం తొక్కుతున్న యువతరంగం

మిర్యాలగూడ వార్త మిర్రర్ : మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు ఉద్యములో అగ్రభాగాన ఉండి జిల్లాను సాధించుకుంటామని మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక మినా ఇంజనీరింగ్ మహిళా కళాశాల విద్యార్థినిలు పేర్కొన్నారు.శుక్రవారం మిర్యాలగూడ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో కళాశాలలో జిల్లా ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో పలువురు విద్యార్థినీలు మాట్లాడారు.జిల్లా ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాల గురించి సాధన సమితి నాయకులు అవగాహనా కల్పించారు. జిల్లా పరిధిలో నియామకం అయ్యే పోస్టుల్లో 95% స్థానికులకు ఇస్తారన్నారు. పోలీస్, గ్రూప్-4 పోస్టులు జిల్లా వారికే చెందుతాయన్నారు. స్థానిక నియామకాల్లో స్థానికులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. జిల్లా ఏర్పాటు కోసం జరుగుతున్న ఉద్యమంలో ఇంజనీరింగ్ విద్యార్థినిలు పాల్గొనలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా ఏర్పాటు ఉద్యమంలో పాల్గొంటామని ప్రతిజ్ఞ చేసారు.కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థినిలు పాల్గొన్నారు. కార్యక్రమంలో సాధన సమితి నాయకులు చేగొండి మురళి యాదవ్,జ్వాలా వెంకటేశ్వర్లు,బంటు కవిత,ప్రిన్సిపాల్ ఎస్ కే షాజీ, వైస్ ప్రిన్సిపల్ బడే సాహెబ్, రమేష్,వాణి తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీలోకి పోన్నం సాంబయ్య గౌడ్

టేకుమట్ల : వార్త మిర్రర్ : టేకుమట్ల మండలంలోని కుందనపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు పొన్నం సాంబయ్య గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పొన్నం సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ. టిఆర్ఎస్ పార్టీ మాటలకే పరిమితం తప్ప బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాట పాడడం లేదని అన్నారు. బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని తిరిగి కాంగ్రెస్ లోకి చేరుతున్నట్టు .అదే విధంగా రానున్న రోజుల్లో భూపాలపల్లి నియోజకవర్గంలో తిరిగి కాంగ్రెస్ జెండా ఎగరడం తధ్యమని సాంబయ్య అన్నారు. ఈ సందర్భంగా వారితోపాటు దళిత నాయకులు మాదుగుల కొమురయ్య, మాదుగుల సది, కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.



## అగ్నిమాపక ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులలో ప్రమాదాలపై అవగాహన

దేవరకొండ అక్టోబర్ 21 వార్త మిర్రర్ : దేవరకొండ అగ్ని మాపక అవగాహన కార్యక్రమాన్ని ఆదిత్య ఫీలింగ్ స్టేషన్లో శుక్రవారం నాడు నిర్వహించారు.ఫైర్ స్టేషన్ సిబ్బంది ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. పెట్రోల్ బంకులలో అగ్నిప్రమాదాలు సంభవిస్తే తీసుకో వాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదాల నివారణకు నీటిని వినియో గించే విధానాలను విన్యాసాల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ రాజు నాయక్, మధు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థులను ఉత్తేజం చేయడమే ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యం



## తాటికుంట మైసమ్మ విగ్రహం చోరీ

వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 21 ఇబ్రహీంపట్నం:- యాచారం మండలం తాడిపర్తి గ్రామంలో ఎంతో ప్రసిద్ధి చెందిన తాటికుంట మైసమ్మ దేవాలయం లో నిన్న రాత్రి అమ్మవారి విగ్రహాన్ని ఎవరో గుర్తు తెలియని దుండగులు ఆపహారించారు. ఆలయంలో ఉన్న సిసి కెమెరా లను ధ్వంసం చేసి విగ్రహాన్ని అపహారించారు.గతం లో కూడా అమ్మవారి హుండీ దొంగిలించారు నేడు ఏకంగా అమ్మవారి విగ్రహాన్నే మాయం చేశారు.ఆలయం అటవీప్రాంతంలో ఉండటం తో సాయంత్రం లోపే ఆలయ ప్రాంగణం నిర్మానుష్యంగా ఉంటుంది అదే అదనుగా చెసుకుని దొంగతనానికి పాలపిడినట్టు స్థానికులు చర్చించుకుంటున్నారు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ముమ్మరం చేశారు

## ఈనెల25న లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి బంధనం



రేగొండ : వార్త మిర్రర్ : ఈనెల 25న మంగళ వారం కేతు గ్రస్త సూర్య గ్రహణం సంభవించుచున్నందున కోటంచ శ్రీ లక్ష్మి నృసింహ స్వామి దేవస్థానం నందు ఉదయం 6.00 గంటల లోపు శ్రీ స్వామి వారికి నిత్య పూజలు , మహా నివేదన నిర్వహించి ప్రధాన దేవాలయం ద్వార బంధనం చేయబడునని ఆలయ నిర్వాహకులు తెలిపారు తిరిగి 26న బుదవారం ఆలయ ద్వారాలు తెరచి మహా సంప్రోక్షణ నిర్వహించి, రాజ నక్షత్రం సందర్భంగా శ్రీ స్వామి వారికి, అమ్మవారికి, అభిషేకములు, అలంకరణ, భక్తులకు, దర్శనములు, అర్జిత సేవలు నిర్వహించబడును అని తెలిపారు.



## పద్మశ్రీ గజం గోవర్ధన రూపొందించిన చేనేత వస్త్రాల మ్యూజియంను సందర్శించిన ఎమ్మెల్యే.. దేవి రెడ్డి సుధీర్‌రెడ్డి

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 21 : పద్మశ్రీ గజం గోవర్ధన తాను రూపొందించిన మరియు ప్రపంచంలో అనేక దేశాల్లో సేకరించిన చేనేత వస్త్రాల మ్యూజియంను దిల్ సుఖ్ నగర్ నందు వారి నివాసంలో ఏర్పాటు చేశారు. ఈ రోజు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా గోవర్ధన తాను స్వయంగా రూపొందించిన మరియు వివిధ దేశాల్లో స్వయంగా శిక్షణ ఇచ్చి తయారు చేయించిన అనేక రకాల వస్త్ర డిజైన్లు శాసనసభ్యులు సుధీర్ రెడ్డి కి చూపించి,వాటి కళాత్మక నైపుణ్యాన్నీ వివరించారు. అలాగే వాటిని రూపొందించే విధానాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ చేనేత రంగంలో స్వయం ప్రతిభతో అనేక డిజైన్లు రూపొందించి అంతర్జాతీయ ఖ్యాతిని తీసుకురావడం, అలాగే భావి తరాలకు పనికివచ్చే విధంగా ఎంతో వ్యయ ప్రయాసాలకు ఓర్చి హ్యాండ్లూమ్ మ్యూజియంను ఏర్పాటు చేయడం అభినందనీమని ఎల్.బి.నగర్ వాస్తవ్యులు కావడం గర్వించదగ్గ విషయం అని తెలిపారు. ఇకముందు చేనేతను ఇంకా అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ రమేష్ ముదిరాజ్,వున్న శ్రీనివాస్ శ్రీశైలం యాదవ్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ముస్తూర్జపల్లి యూత్ ఆధ్వర్యంలో కాలే విక్రమ్ పుట్టినరోజు వేడుకలు

ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ అక్టోబర్ 21 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి ముస్తూర్జ పల్లి గ్రామంలో కాలే విక్రమ్ పుట్టినరోజు వేడుకలు ముస్తూర్జ పల్లి యువకులు అంగరంగ వైభవంగా జరిపారు ఈ కార్యక్రమంలో క్రేజీ డాన్స్ మాస్టర్ రాజు. జిహెచ్ఎంసి సుబ్బు. కార్తీక్. దీపక్. సాయి. టిల్లు. అయోధ్య. మహేందర్ కాంత్. శివకుమార్ .ప్రకాష్. సిద్దు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షున్నీ భూపాల్ యాదవ్ మందలింపు

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : జనగామ గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తిరుమలేష్ అనారోగ్యంతో ఉన్న అతని నివాసానికి వెళ్లి జనగామ ఎన్నికల ఇంచార్జ్ కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పరామర్శించి మనో ధైర్యాన్ని ఇచ్చారు ఉప ఎన్నికల్లో భాగంగా టిఆర్ఎస్ పార్టీ కోసం చాలా కష్టపడుతున్నడని అన్నారు వాతావరణం ప్రభావాల వల్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకొని ప్రచారంలో పాల్గొనాలని సూచించారు.

## ఆకుతోటపల్లి హైస్కూల్లో విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన ఉప్పల వెంకటేష్ జడ్పిటిసి

ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ అక్టోబర్ 21 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి ఆకుతోటపల్లి గ్రామంలో ఘనంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో ఆమన్ గల్ మండలంలోని ఆకుతోటపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుండి 10వ తరగతి వరకు 185 మంది విద్యార్థులకు స్కూల్ డ్రెస్ లో పంపిణీ ఉప్పల ట్రస్ట్ అధ్వర్యంలో 185మంది ఆకుతోటపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వేంకటేశ్, ఎంపీపీ నిర్మళ శ్రీశైలం గౌడ్,గ్రామ సర్పంచ్ రజిత శ్రీనివాస్ రెడ్డితో కలిసి పంపిణీ చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేద ప్రజలకు అండగా ఇదే రకంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వుంటుందని తెలియజేసారు.ట్రస్ట్ ద్వారా గూడు లేని అనేక మంది నిరుపేదలకు ఇంటి నిర్మాణాలు అలాగే నిరుపేద విద్యార్థులకు చదువును అందించడం, కరోనా సమయంలో 14500 కరోనా కిట్ల పంపిణి,చనిపోయిన కుటుంబానికి అండగా ఆర్థిక సహాయం ఇలా అనేక కార్యక్రమాలు ట్రస్ట్ ద్వారా చేపడుతున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు శృతిలయ కల్చరల్ చైర్మన్ చిత్తరంజన్ దాస్, స్కూలు ప్రధానోపాధ్యాయులు కిషన్ ఎస్ ఎం సి



చైర్మన్ హై స్కూల్ సత్యం ప్రైమరీ స్కూల్ చైర్మన్ కృష్ణయ్య వార్డ్ సభ్యులు కొండయ్య విజయ్ తిరుపత య్య కిషోర్ నాయక్ వెంకటేయ్య వెంకట్ రెడ్డి కృష్ణ రెడ్డి గ్రామస్తులు యువకులు పెద్దలు వెంకటేష్ అన్న మిత్రమండలి సభ్యులు పాల్గొన్నార



## నిజమైన మానవత్వాన్ని చాటుతున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 21 : మాడ్గుల మండలంలోని దొడ్లపాడు గ్రామానికి చెందిన గౌని లక్ష్మమ్మ కు చిన్న గాయమై అది ఇన్ఫెక్షన్ అయి మోకాలు వరకు కాలు తీసివేయడం జరిగింది. ఇట్టి విషయం ఫౌండేషన్ సభ్యుల ద్వారా తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వెంటనే స్పందించి తక్షణ సాయం కింద రూ.5000 వేల ఆర్థికసాయం ఫౌండేషన్ సభ్యుల ద్వారా గౌని లక్ష్మమ్మ కు అందజేయడం జరిగింది.పేద ప్రజల సంక్షేమం కొరకు ఫౌండేషన్ సేవలు కొనసాగుతాయని, నిరుపేదలకు ఆపదలో సాయంగా ఫౌండేషన్ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా గౌని లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో రాంనుంతల మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు,ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్, మస్న గిరి నర్సింహా గ్రామస్థులు వెంకటయ్య, నర్సింహా, ఎదుల మల్లయ్య, బాడిగ నర్సింహా ,జంగయ్య, నందు సామల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా సాగుతున్న కాంగ్రెస్ గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం




చౌటుప్పల్ వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రోజు చౌటుప్పల్ మున్సిపాలిటీ లో15వ వార్డులో, ఇంటింటికీ, ప్రతి గడప గడపకు వెళ్లి మునుగోడు ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి ప్రజలతో మమేకమై మాట్లాడుతూ ప్రతి పేదవాడి సమస్యను వారి జీవనశైలి ఎలా ఉంది అని తెలుసుకుంటూ, ప్రతి కులాల వారి వారి జీవన ఉపదులను అడిగి తెలుసుకుంటూ, కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు జీవన ఉపాధి కల్పించిందని, అన్ని కులాల వారి వృత్తులను ప్రోత్సహిస్తూ వచ్చింది అని, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఉన్నపుడు చేసిన అభివృద్ధిని, మరియు పేదవాడి కోసం కాంగ్రెస్ తెచ్చిన పథకాలను గుర్తు చేస్తూ, ఇప్పుడు రాష్ట్రంలో టీఆర్ఎస్ పాలనలో మునుగోడు కు చేస్తున్న అన్యాయాన్ని అదేవిధంగా కేంద్రంలో బిజెపి పాలనలో పెరుగుతున్న ధరలను గురించి ప్రజలకు వివరించారు, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తె అందరి సమస్యలు తీరతాయని, మొదటి అడుగు మునుగోడు నుండే పడాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో 15వ వార్డు అధ్యక్షుడు ఊదరి సురేష్, సమన్వయ కమిటీ మెంబర్ బొజ్జ బుచ్చయ్య, మండల నాయకులు ఉదరి శ్యాంసుందర్, ఉదరి మహేష్, ఊదరి రాజు, ఊదరి విజయ్, ఊదరీ శరత్, గ్యార శీను, పోలపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు

## కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్ పుట్టినరోజు సందర్భంగా మొక్కనాటి శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ జిల్లా గ్రంధాలయం శాఖ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్లు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి,భరత్ కుమార్



వార్త మిర్రర్ అక్టోబర్ 21 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : స్థానిక శాసనసభ్యులు కెపి వివేకానంద పుట్టినరోజు సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి మొక్క బహుకరించి నాటి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మేడ్చల్ జిల్లా గ్రంధాలయం శాఖ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్లు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, భరత్ కుమార్ మరియు TRS నాయకులు బాలకృష్ణ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మురళీ యాదవ్, మరియు తెరాస నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రగతి నగర్ లో 'అతిధి బిర్యానిస్ పులావ్స్ హౌస్'ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపి వివేకానంద్ మరియు సుధీర్‌రెడ్డి

వార్త మిర్రర్ అక్టోబర్ 21 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన 'అతిధి బిర్యానిస్ పులావ్స్ హౌస్'ను ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పట్టాభి రామాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ సిహెచ్ సుధీర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు మరియు నాయకులు తది తరులు పాల్గొన్నారు.



# ర్యాలీగా బయలుదేరిన ఐక్యత ఫౌండేషన్ కార్యకర్తలు

### ఐక్యత ఫౌండేషన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి స్వాగతం పలికిన కార్యకర్తలు

వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 21 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి పలు గ్రామాల నుంచి ఐక్యత ఫౌండేషన్ సభ్యులు కార్యకర్తలు ప్రజలు యువకులు ఎంతోమంది ర్యాలీగా బయలుదేరి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కి ఘన స్వాగతం పలకడానికి ర్యాలీగా బయలుదేరడం జరిగింది

# ఇదే చివరి అవకాశం!



నవంబరు మూడో వారంలో ఆ సమావేశంలో మూడు అంశాలపై ఏకాభిప్రాయం కుదిరి, వాటిపై సంతకాలు చేయకపోయినా.. తెలుగు రాష్ట్రాలు హాజరుకాకపోయినా ఆర్ఎంసీ విఫలమైనట్లు కృష్ణానదీ యాజమాన్య బోర్డుకు నివేదిస్తాం" అని పిళ్లై తెలుగు రాష్ట్రాలకు స్పష్టం చేశారు.ఈ మేరకు ఇప్పటిదాకా జరిగిన ఆర్ఎంసీ సమావేశాల సారాంశంతో ఇరు రాష్ట్రాలకు లేఖ రాశారు. ఆర్ఎంసీ సమావేశాలకు ఇరు రాష్ట్రాలు పోటాపోటీగా గైర్హాజరవడంతోపాటు పదేపదే విజప్తి చేసినా పట్టించుకోకపోవడంతో చిర్రెత్తుకొచ్చిన ఆర్ఎంసీ కన్వీనర్.. ఈ నెల 17న జరిగిన సమావేశంలో తీవ్రస్థాయిలో మండిపడినట్లు తెలిసింది. 'తెలుగు రాష్ట్రాలకు ఇష్టం లేకుండా మనమెందుకు పనిచేయడం? వాళ్లెప్పుడు కోరితే అప్పుడే 6వ సమావేశం పెట్టండి. దానికీ రాకుంటే ఆర్ఎంసీ లక్ష్యం నెరవేరలేదని బోర్డుకు నివేదిద్దాం' అని ఆయన అధికారులతో అన్నట్లు సమాచారం. మరోవైపు ఆంధ్రప్రదేశ్ కోసం కృష్ణా బోర్డు రూపొందించిన ప్రతిపాదనలు అంగీకరించబోమని, ప్రధానంగా రూల్‌కర్వ్ తదితర అంశాలపై తమ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకపోతే ఆర్ఎంసీ సమావేశాలకు హాజరై ప్రయోజనం లేదని స్పష్టం చేస్తూ ఈ నెల 6న తెలంగాణ ఈఎన్సీ సి.మురళీధర్ రాసిన లేఖనూ తాజాగా పంపిన సారాంశానికి జతచేశారు. భవిష్యత్తులో జరిగే కార్యక్రమాలను ముందే ఎలా ఉహించగలమని, వాటి హాజరుకే ప్రాధాన్యం ఉంటుందని, ఆర్ఎంసీ సమావేశాలకు గైర్హాజరవడానికి ఇదే కారణమని ఈఎన్సీ ఆ లేఖలో గుర్తు చేయడం గమనార్హం.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038